www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 72   సోమవారం, జూలై 27, 2026, పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

## - జై జవాన్ - జై కిసాన్ -జై యువ అని నినదించండి

● లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి వయస్సు 21 ఏండ్లకు తగ్గించాలి ● తీర్మానాన్ని ఉభయ సభల్లో అమోదించి కేంద్రానికి పంపిస్తాం ● ఢిల్లీ ఉద్యమ బాధిత కుటుంబాలకు సాయం అందించాలి : జాతీయ మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


**హైదరాబాద్, జూలై 26:** యువశక్తే దేశ భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని, అందుకే 'జై జవాన్ – జై కిసాన్ – జై యువ' అని నినదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ నిర్మాణంలో యువతను మరింత భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తుల కనిష్ఠ వయోపరిమితి ని 25 ఏండ్ల నుంచి 21 ఏండ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. జాతీయ మీడియా ప్రతినిధులు ఆదివారం హైద రాబాద్‌లో ఆయనను కలిసిన సందర్భంలో పలు విషయాల పై స్పందించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో నాయకత్వ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న యువతకు, అదేస్థాయిలో రాజకీయ



వ్యవస్థలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇటీవల నిర్వహించిన సీబీఎస్ఈ, నీట్, నెట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల

మిగతా2లో...

# వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ



**హైదరాబాద్, జూలై 26:**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రధాని మోడీ స్పందించారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతదేశాన్ని రక్షించడంలో మన వీర సైనికులు చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు, అంకితభావానికి దేశం యావత్తూ కృతజ్ఞతలు తెలుపుతోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ

మిగతా2లో...

# కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ, జూలై 26:** కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా 36 రోజులుగా విద్యార్థుల చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ శాఖను అప్పగించారు. ఆదివారం బాధ్యతలు

మిగతా2లో...



# బాలకృష్ణను పరామర్శించిన బాబు..

**హైదరాబాద్, జూలై 26:** నగరంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఎఐజి) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ నటుడు, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణను ఎపి సిఎం చంద్రబాబు ఆదివారం పరామర్శించారు. గత వారం సినిమా షూటింగ్‌లో గాయపడిన బాలకృష్ణకు

మిగతా2లో...

# కొమురవెల్లిలో రైల్వే హాల్ట్ స్టేషన్

● ప్రారంభించిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ● వచ్చే ఏడాది కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం ● ట్రిపుల్‌ఆర్‌పై త్వరలోనే మోడీ శుభవార్త ● హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు





# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

ఎన్యూమరేషన్ పత్రాల పూరింపులో ఇక్కట్లు

కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ

శాశ్వత వలస, మరణించిన వారి ఓట్ల తొలగింపు

ఆగస్టు 3లోగా పూర్తి చేసేందుకు ఈసీ కసరత్తు



**హైదరాబాద్, జూలై 26:** ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో

మిగతా2లో...



# ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

రూ.2,278.14 కోట్లతో 2,009.23 ఎకరాల్లో ఏర్పాటు :

ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 26:** ఉత్తర తెలంగాణకు గేమ్‌చేంజర్‌గా మారనున్న ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చిందని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.2,278.14 కోట్లతో నిర్మించనున్న ఎయిర్‌ఫీల్డ్‌కు అవసరమైన 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో 1,609.23 ఎకరాలు భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అవసరాల కోసం, 400 ఎకరాలు సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ఎంఆర్‌ఓ కార్గో టెర్మినల్, హ్యాంగర్లు, భవిష్యత్ విస్తరణ అవసరాల కోసం కేటాయించనున్నట్టు

మిగతా2లో...

# రానున్న 3 రోజుల్లో తెలంగాణలో విస్తారంగా వర్షాలు..



**హైదరాబాద్,జూలై 26:** వాయవ్య బంగాళాఖాతం దానికి ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా–పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడనం ఆదివారం వాయుగుండంగా మారిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల

మిగతా2లో...




# ఇది ఆరంభమే...

ఈ పోరాటం ఇక్కడితో ఆగిపోదు

బొద్దింకలు శాంతియుతంగా ఉద్యమించాయి

అండగా ఉన్న వారందరికీ ధన్యవాదాలు : సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

# ఆరోగ్య రంగానికి ప్రధాని మోడీ పెద్దపీట: రాంచందర్ రావు



**హైదరాబాద్, జూలై 26:**ఆరోగ్య రంగానికి ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద పీట వేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, రోగికి చేసే వైద్యం ఒక వ్యక్తికే కాకుండా సమాజానికి, దేశానికి చేసే సేవగా భావించాలని ఆయన తెలిపారు. బిజెపి డాక్టర్స్ సెల్

మిగతా2లో...

సోమవారం, జూలై 27, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణలో తలెత్తిన సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి కుటుంబాల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆందోళనల సందర్భంగా నమోదైన కేసులను సమీక్షించడంతో పాటు నష్టపోయిన కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేటి యువత 21 ఏండ్ల వయస్సులోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా సేవలందిస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తోందన్నారు. ప్రపంచస్థాయి సంస్థలకు సైతం నాయకత్వం వహిస్తోందని వెల్లడించారు. సాంకేతిక, పరిపాలనా, వ్యాపార రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్న యువతకు చట్టసభల్లోనూ తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏండ్లకు తగ్గించిన విషయాన్ని, 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 21 ఏండ్లకు సవరించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. అదే స్ఫూర్తితో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 25 నుంచి 21 ఏండ్లకు, శాసనమండలి, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 30 నుంచి 25 ఏండ్లకు తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించేందుకు ఆగస్టు నెలలో తెలంగాణ శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం పోటీ వయోపరిమితి తగ్గింపును కోరుతూ అధికారిక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, పార్లమెంట్ సీట్ల పెంపుదల, మహిళా రిజర్వేషన్ వంటి అంశాలతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయోపరిమితి తగ్గింపు అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత పాత్రను మరింత విస్తరించడం దేశ

# కొమురవెల్లిలో రైల్వే హాల్ట్ స్టేషన్

**కొమురవెల్లి, జూలై 26:** తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మోడీ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కొమురవెల్లి పుణ్యక్షేత్రంలో రైల్వే హల్ట్ స్టేషన్‌ను కిషన్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నా రు. రెండేండ్లలో ఈ స్టేషన్‌ను నిర్మించి స్వామి వారి సన్నిధిలో భక్తులకు అంకితం చేస్తున్నామని.. దూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనా నికి వచ్చే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ నుంచి కేవలం రూ.20తో ఇక్కడికి రావచ్చన్నారు. ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న ఈ లైన్‌ను త్వరలోనే రూ.300 కోట్లతో విద్యుద్దీకరిస్తామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31తేదీ లోగా సిరిసిల్లకు రైలు ప్రారంభిస్తా మన్నారు. వచ్చే ఏడాది వేములవాడ, 2029లోగా కొత్తపల్లి వరకు ఈ రైల్వేలైన్ పనులు పూర్తి చేస్తామన్నారు.

హైదరా బాద్ నుంచి యాదాద్రి వరకు రూ.500 కోట్లతో నిర్మించ బోయే ఎంఎంటీఎస్ రైలుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇవ్వాల న్నారు. రూ.3500 కోట్లతో పాండురం గాపురం, భద్రాచలం పనులు పూర్తి చేయబోతున్నా మని, తెలంగాణలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇచ్చిందన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందనీ.. వచ్చే ఏడాది దాన్ని ప్రారం భించుకోబోతున్నామన్నారు రూ.5 లక్షల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు బుల్లెట్ ట్రైన్ల ద్వారా జరుగుతోందని.. తెలంగాణ అభివృద్ధిలో బుల్లెట్ ట్రైన్ల గేమ్ చేంజర్ కాబోతున్నాయన్నారు. ట్రిపుల్ ఆర్కు సంబంధించి త్వరలోనే మోడీ శుభవార్త అందిస్తారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. లక్షలాది మంది మల్లన్న భక్తులు అనేక ఏండ్లుగా రైల్వే స్టేషన్ కావాలని కోరిన ట్లు తెలిపారు.

ప్రభు త్వం వారి కోరికను నెరవేర్చిం దన్నారు. అంతకుముందు కొము రవెల్లి మల్లన్న ఆల యాన్ని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీలు మాధవనేని రఘునందన్‌రావు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగా మ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు పింగళి శ్రీపాల్ రెడ్డి, అంజిరెడ్డి, రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆలయ అధికా రులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.


# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు రద్దవుతుందనే విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటరు నమోదు పత్రాలు నింపడానికి సహాయ పడేందుకు ఎన్నికల సంఘం కొత్తగా మరిన్ని హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసింది. **బీఎల్ఓల ఇక్కట్లు....** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో బాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి సేకరించేందుకు పలుచోట్ల బీఎల్ఓలు అవస్థలు పడుతున్నారు. చిరునామాలు మారడం, పట్టణాల్లో ఓటు హక్కు ఉన్నవారికి గ్రామాల్లోనూ ఉండడం వంటి కారణాలతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఆరా తీస్తున్నా, కొందరి ఓటర్ల ఆచూకీ లభించడం లేదు. రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారు పట్టణాల్లో ఓటును వదిలిం చుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే వారు స్వగ్రా మాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్నారు. దీంతో వారు తిరిగి బీఎల్ఓలకు పత్రాలను సమర్పించడం లేదు. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగిస్తున్నారు. గ్రామాలను వదిలి వెళ్లిన జాబితాను ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. అందుబాటులో లేని ఇంటి ఓనర్లను ఫోన్లో సంప్రదిస్తున్నారు. కొంతమంది సమయం ఉంది కదా! అని దాట వేస్తుండగా, మరికొందరి ఫోన్లు పని చేయక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పక్కింటి వారితో మాట్లాడి స్థానికంగా ఉండటం లేదని వివరాలు నమోదు చేసుకుం టున్నారు. ఆగస్టు 3తో గడువు ముగుస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిగా సర్ ప్రక్రియపైనే దృష్టి పెట్టింది. **తేల్చుకోని డబుల్ ఓటర్లు** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నివసిస్తున్న వారిలో కొంతమందికి గ్రామాల్లోనూ ఓట్లున్నాయి. అక్కడే ఉంచుకోవాలా? ఇక్కడ కొనసాగించాలా? అనే మీమాంసలో ఉన్నారు. గ్రామాల్లో భూములు, ఇండ్లు ఉన్నవారు అక్కడి జాబితాల్లోనే పేర్లు ఉంచేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. వీరందరికీ నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలు అందించగా తిరిగి అప్పగించాలని కోరుతున్నప్పటీ పట్టించుకోవట్లేదు. సంబంధిత బీఎల్‌వోలకు అప్పగించి ఎక్కడ నమోదు చేసుకున్నారో చెబితే ఆ విషయాన్ని 'సర్'లో నమోదు చేస్తామని ఎన్నికల సంఘం చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఫారాల అందజేత కార్యక్రమం నగరాల్లో మందకొడిగా సాగుతోంది. **బూత్‌ల వారీగా డిజిటలైజేషన్...** రాష్ట్ర వ్యాప్తంగా బూత్‌ల వారీగా బీఎల్ఓలు ఓటర్లకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. ప్రతి రోజు తమకందిన ఎన్యూమరేషన్ ఫారాలను నమోదు ఎన్నికల సంఘం వెబ్‌సైట్లో నమోదు చేసి వివరాలను పై అధికారులకు నివేదిస్తున్నారు. అందుబాటులో లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన, మృతిచెందిన వారి వివరాలను పొందుపర్చి, తొలగింపు జాబితాలో చేరుస్తున్నారు. ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి సమర్పించకపోవడంతో డిజిటలైజేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.

# ఎపిలో రోజురోజుకూ పెరుగుతున్న కరోనా కేసులు..

**హైదరాబాద్, జూలై 26:** ఎపిలో కరోనా వైరస్ పాజిటివ్ కేసులు రోజు రోజుకూ ఎక్కువవుతున్నాయి. ఇప్పటి వరకూ అందని అధికారిక లెక్కల ప్రకారమే 39 కేసులు నమోదయ్యాయి. అయితే అనధికారికంగా మరికొన్ని కేసులుండవచ్చు. ఎపిలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులు పెరుగుతుండటంతో జనంలో ఆందోళన వ్యక్తమవుతుంది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మరో ఏడు కరోనా కేసులు నమోదు కావడంతో కరో నా వైరస్ వేగంగా విస్తరిస్తుందని వైద్య నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని, భయపడా ల్సిన అవసరం లేదని, అనవసర ఆందోళన చెందవద్దని సూచిస్తున్నారు. ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ కావడంతో జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పితో బాధపడుతున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచి స్తున్నారు. ఇక కరోనా వైరస్ వ్యాప్తితో ప్రభుత్వం




అప్రమత్తమయింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. అయితే చాలా మంది ఇన్ పేషెంట్లుగా చేరడం లేదని, హోం ఐసొలేషన్ లో చికిత్స పొందుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని అంటున్నారు. మృతి చెందిన నలుగురు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారేనని అన్నారు. అయితే దీర్ఘకాలిక రోగులున్న వారు మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలికాలం కావడంతో వైరస్ వేగంగా విజృంభించడానికి అవకాశాలను కొట్టి పారేయలేమని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే బయటకు వెళ్లినప్పుడు విధిగా మాస్క్ లను ధరించాలని, బయట నుంచి వచ్చిన తర్వా త చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచిస్తున్నారు.

## వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వారు ప్రదర్శించిన సాహసం ప్రతి భారతీయుడికి గర్వకారణం. వారి అచంచలమైన దేశభక్తి, కర్తవ్యనిష్ఠ భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. 'కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్టతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను' అని పేర్కొన్నారు. కర్నా టకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రిగా ఉన్నారు. ఇక నుంచి విద్యా శాఖ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు.

## బాలకృష్ణను పరామర్శించిన బాబు..

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల మోకాలికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిన విషయం విదితమే. ఈ సందర్భంగా చంద్రబాబు తన బావమరిది అయిన బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఎంత వేగంగా కోలుకుంటున్నదీ వాకబు చేశారు. అనంతరం వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి బాలకృష్ణకు అందిస్తున్న చికిత్స, తదుపరి పునరావాస ప్రణాళికల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ ఆరోగ్యం నిలకడగా ఉందని, నిపుణుల బృందం పర్య వేక్షణలో ఉన్నారని పేర్కొన్నాయి. మరికొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్య బృందం స్పష్టం చేసిం ది. వైద్యుల సూచనల మేరకు త్వరలోనే బాలకృష్ణ డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సంపూర్ణ ఆరోగ్యంతో బాల కృష్ణ తిరిగి ఇంటికి చేరుకోవాలని, మళ్లీ ఎప్పటి లాగే షూటిం గ్‌లలోనూ, ప్రజా సేవలోనూ వేగంగా పాల్గొనాలని అభిమానులు సామాజిక మాధ్య మాల వేదికగా ఆకాంక్షిస్తున్నారు.

## ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రహదారుల మళ్లింపు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తరలింపు, వాగుల మళ్లింపు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ల మార్పు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి అన్ని అనుబంధ పనులకు అవసరమైన నిధులను కూడా పరిపాలనా అనుమతిలో భాగంగా కేటాయించినట్టు తెలిపారు. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేయనున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ వల్ల ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, కార్గో రవాణా, పర్యాటకం, రక్షణ రంగాలకు ఊతం లభించడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. భూసేకరణతో పాటు రహదారులు, విద్యుత్ లైన్లు, ఇతర మౌలిక వసతుల మార్పిడి పనులను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్టు వెంకటరెడ్డి తెలిపారు.

## రానున్న 3 రోజుల్లో తెలంగాణలో విస్తారంగా వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఇది రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ వాయుగుండం సోమవారం పారాదీప్-సాగర్ ద్వీపాల మధ్య ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను దాటుతుందని వెల్లడించింది.

దీని ప్రభావంతో 31వరకు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, పిడుగులతోపాటు కూడిన వర్షాలు కురుస్తాయని వివరించింది. కాగా, జూలైలో రాష్ట్రంలో 43% లోటు వర్షపాతం నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొన్నది. సాధారణ సగటు వర్షపాతం 227.4 మి.మీ కురువాల్సి ఉండగా, 109.7 మి.మీ కురిసిందని తెలిపింది.

# ఇది ఆరంభమే...

**న్యూఢిల్లీ, జూలై 26:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ'(సీజేపీ)గత 37 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షను విరమించింది. అనంతరం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆదివారం ఉదయం ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తనకు టైఫాయిడ్ సోకడంతో పాటు జ్వరం 101 డిగ్రీలకు చేరడంతో చివరిరోజు నిరసనకారులను వ్యక్తిగతంగా కలువలేకపోయానని, ఇందుకు క్షమించాలని కోరారు. దేశం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ, మద్దతుదారులకూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విమర్శల వల్లే మరింత మెరుగయ్యామని, ఇది ఆరంభం మాత్రమేనని, సీజేపీ ప్రయాణం ముందుకు సాగుతుందన్నారు. సీజేపీ ముఖ్యప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ ఢిల్లీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు.

## ఆరోగ్య రంగానికి ప్రధాని మోడీ పెద్దపీట: రాంచందర్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జాతీయ భావంతోనే దేశాభివృద్ధి సాధ్యం అని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను కేటాయిస్తోందని ఆయన చెప్పారు. జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలలో అవసరమైన మందులు, పరికరాలు, సిబ్బంది జీతాల వరకు మెజారిటీ నిధులను కేంద్రమే అందిస్తోందని ఆయన తెలిపారు. కోవిడ్ సమయంలో భారత్ బయోటెక్ స్వదేశీ వ్యాక్సిన్ రూపొందించడానికి ప్రధాని మోడీ అందించిన ప్రోత్సాహమే కారణమని కొనియాడారు. స్వచ్ఛ భారత్ పరిసరాల పరిశుభ్రతకే కాక 'స్వస్థ భారత్' సాధనకు పునాదిగా నిలిచిందని తెలిపారు. ఖేలో ఇండియా, అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆరోగ్యంపై అవగాహన పెరిగిందన్నారు. సోషల్ మీడియా (వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్)లో వచ్చే అనధికారిక వైద్య సలహాలు, చిట్కాలను నమ్మి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, తప్పని సరిగా అర్హులైన డాక్టర్ల సలహాలు మాత్రమే పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. **కార్గిల్ యోధుల త్యాగాలు స్మరణీయం:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ సరిహద్దులను కాపాడేందుకు ప్రాణ త్యాగం చేసిన అమర వీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. అంతకు ముందు ఆయన పరేడ్ గ్రౌండ్ ఆవరణలోని స్థూపం వద్ద కార్గిల్ యోధులకు నివాళి అర్పించారు. యువతలో జాతీయ భావం పెంపొందాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాష్ట్రీయతతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్ వంటి చిన్న దేశాలు శత్రువుల మధ్య ఉన్నప్పటికీ, జాతీయ భావం, పక్కా పరిశోధనలు, సైనిక శిక్షణ, అధునాతన వైద్య విధానాల వల్ల ప్రపంచంలోనే శక్తివంతంగా ఎదిగాయని గుర్తు చేశారు. సోషలిజం, కమ్యూనిజం, క్యాపిటలిజం కంటే 'నేషనలిజం' (రాష్ట్రీయత) ద్వారానే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని రాంచందర్ రావు తెలిపారు. సమాజ ఆరోగ్య రక్షణలో భాగస్వాములవుతున్న వైద్యులందరికీ రాశీచందర్ రావు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన టూరిజం ఇన్ ఫ్లుయెన్సర్లు





**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి జూలై 26(పీపుల్స్ న్యూస్)**

మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని ఆదివారం దేశంలోని వివిధ ప్రాంతాల టూరిజం ఇన్ ఫ్లుయెన్సర్లు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ వారికి స్వామి వారి శేషవస్త్రాలను బహుకరించారు. ఆలయ విశిష్టత, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. ములుగు జిల్లాలోని టూరిజం ప్రదేశాలైన రామప్ప, మేడారం, లక్నవరం, బోగత, మల్లూరు ప్రదేశాల గురించి యూట్యూబ్ ద్వారా ప్రమోట్ చేయనున్నారు.

వారి వెంట తహసీల్దార్ గిరి బాబు, ఈవో భాస్కర్, ఆర్ ఐ రమేష్, కలెక్టర్ సీసీ నాగరాజు, హరిత మేనేజర్ రంజిత్, టూరిస్ట్ పోలిసులు శ్రీకాంత్, బద్రు, దశరథ్, దేవాదాయ, పురావస్తు, టూరిజం, రెవెన్యూ శాఖల సిబ్బంది, తథితరులు ఉన్నారు



## అప్రమత్తతే రక్ష- పస్రా ఎస్ఐ తాజుద్దీన్



**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 26 (పీపుల్స్ న్యూస్)**

సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త పద్ధతులు వాడుతున్నారని పస్రా ఎస్.ఐ తాజుద్దీన్ హెచ్చరించారు.మోసగాళ్లు బ్యాంకు అధికారులుగా, పోలీసులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, కస్టమర్ కేర్ ప్రతినిధులుగా లేదా మీకు తెలిసిన వ్యక్తులుగా నటిస్తూ ఫోన్ చేస్తున్నారని తెలిపారు.ఎల్లప్పుడూ కాల్ చేసే వ్యక్తి గుర్తింపును సరిచూసుకోవాలని ప్రజలకు సూచించారు.ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీలు పాస్‌వర్డ్‌లు ఏటీఎం పిన్నులుఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.తెలియని లింక్‌లు క్లిక్ చేయడం, డబ్బు పంపడం లేదా వ్యక్తిగత వివరాలు ఇచ్చే ముందు ఒకసారి ఆలోచించాలని కోరారు.ఆన్‌లైన్‌లో ఏదైనా లావాదేవీ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.అనుమానం వస్తే వెంటనే కాల్ కట్ చేసి సంబంధిత బ్యాంకు లేదా అధికారిని నేరుగా కలవాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటే సైబర్ మోసాలను అరికట్టవచ్చని ఎస్సై పేర్కొన్నారు.ఎవరైనా మోసపోతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.చివరిగా "అప్రమత్తంగా ఉండండి, సురక్షితంగా ఉండండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు

# జేపీ నగర్ లో ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ విస్తృత అవగాహన కార్యక్రమం

**-- అపార్ట్మెంట్ అసోసియేషన్లు, కాలనీ సభ్యులతో సమావేశాలు**
**-- ప్రతి అర్హ ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపు**
**-- కాంగ్రెస్ పార్టీ 'ఏ' బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి**

**బాలానగర్ జులై 27 ( పీపుల్స్ న్యూస్)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు అపార్ట్మెంట్ అసోసియేషన్ల ప్రతినిధులు, జేపీ నగర్ కాలనీ సభ్యులు, స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. రేపు తమ కాలనీల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నా, ప్రజల గొంతు బలంగా వినిపించాలన్నా ముందుగా ఓటరు జాబితాలో పేరు ఉండటం తప్పనిసరి అని స్పష్టం చేశారు.ప్రతి అపార్ట్మెంట్, ప్రతి వీధి, ప్రతి కుటుంబంలోని అర్హులైన ఓటర్లు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. యువత, మహిళలు, వృద్ధులు అందరూ బాధ్యతగా వ్యవహరించి తమ ఓటు నమోదును ధృవీక రించు మకోవడంతో పాటు, ఇంకా నమోదు కాని అర్హులను కూడా నమోదు చేయించాలని కోరారు."ఓటు మన హక్కు... ఓటు మన బాధ్యత" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ఒక్క అర్హ ఓటరు కూడా మిగిలిపోకుండా ప్రతి ఇంటికీ చేరు కోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ 'ఏ' బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు తూము సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భరత్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాశ్, సోషల్ మీడియా నాయకుడు సంతోష్ కుమార్, నరేష్, సత్యనారాయణ మూర్తి, బుచ్చిబాబు, బాబు (రాజు) తదితరులు పాల్గొని స్థానిక ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.



## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో జూలై 26 (పీపుల్స్ న్యూస్) :**

హైదరాబాద్‌లో ప్రభుత్వం చేపట్టిన 'ఇందిరమ్మ టవర్స్' ఇళ్ల కేటాయింపు పేరిట సైబర్ మోసాలు జరిగే అవకాశముందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. లబ్ధిదారుల నుంచి రూ.10,000 ముందస్తు డిపాజిట్ (ఈఎండీ) చెల్లించే ప్రక్రియ ప్రారంభం కావడంతో, సైబర్ నేరగాళ్లు నకిలీ కాల్స్, అపరిచిత లింకులతో బురిడీ కొట్టించే ప్రమాదముందని ఆయన స్పష్టం చేశారు.ఈ పథకంలో ఎలాంటి దళారులు లేదా మధ్యవర్తులకు తావులేదని, ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం చెల్లించిన ఈఎండీ సొమ్ము భద్రంగా ఉంటుందని, ఒకవేళ ఇల్లు కేటాయించకపోతే ఆ మొత్తాన్ని దరఖాస్తుదారుడి ఒరిజినల్ బ్యాంకు ఖాతాకే ప్రభుత్వం నేరుగా తిరిగి జమ చేస్తుందని వివరించారు. "డబ్బులు చెల్లిస్తే ఇల్లు కచ్చితంగా ఇప్పిస్తాం" అని నమ్మించే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. "ఈ రోజే ఆఖరు తేదీ.. వెంటనే డబ్బులు కట్టకపోతే ఇల్లు రద్దవుతుంది" అని భయపెట్టి, తొందరపాటులో నగదు బదిలీ చేయించుకోవడం నేరగాళ్ల ప్రధాన ఎత్తుగడ అని హెచ్చరించారు.వాట్సాప్ లేదా మెసేజ్‌ల ద్వారా వచ్చే అపరిచిత లింకులను నమ్మి ఏపీకే ఫైళ్లను ఇన్‌స్టాల్ చేస్తే ఫోన్ హ్యాక్ అయి బ్యాంక్ ఖాతాలు ఖాళీ అవుతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వ పోర్టళ్లను పోలిన నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి మోసగించే అవకాశం ఉందన్నారు. గైడ్ చేస్తామనే నెపంతో 'ఎనీడెస్క్', 'టీమ్‌వ్యూర్' వంటి స్క్రీన్ షేరింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేయించి బ్యాంకు వివరాలు కాజేస్తారని పేర్కొన్నారు. యూపీఐ పిన్ అనేది కేవలం డబ్బులు చెల్లించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని, రీఫండ్ సొమ్మును స్వీకరించడానికి పిన్ నంబర్ నొక్కాల్సిన అవసరం లేదనే విషయాన్ని లబ్ధిదారులు గుర్తుంచుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఆధార్ కార్డుల ఫొటోలు, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు పంపకూడదని హితవు పలికారు.ఈ పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా '040-24603572' అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఒకవేళ పొరపాటున ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, తక్షణమే పోగొట్టుకున్న సొమ్మును ఫ్రీజ్ చేసేందుకు 1930 ఉచిత హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా ఞఞఞ.ఎఎవతీఎతీఱఎవ.ద్ఘశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుమారస్వామికి ఘన నివాళి

**- ప్రథమ వర్ధంతిలో చిత్రపటానికి ఘనంగా దర్గా కరుణాకర్**



**బాలానగర్ జులై 27 ( పీపుల్స్ న్యూస్)**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ప్రకాష్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ కుమారస్వామి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ప్రకాష్ నగర్ ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దర్గా కరుణాకర్ పాల్గొని స్వర్గీయ కుమారస్వామి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా దర్గా కరుణాకర్ మాట్లాడుతూ, స్వర్గీయ కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు జీవితాంతం కృషి చేసిన అంకితభావం కలిగిన నాయకుడని కొనియాడారు. ఆయన చూపిన సేవా మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు రాఘవతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు గణేష్, బాలు, నర్సింగ్, శ్రీనాథ్, వీర, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొని స్వర్గీయ కుమారస్వామి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

## ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ


**ఖమ్మం, జూలై 26 (పీపుల్స్ న్యూస్) :**

ఫీజుల బకాయి- బిజెపి లడాయి ఖమ్మం జిల్లా, ప్రాంతీయశీ. రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై తెలంగాణ బీజేపీ "ఫీజుల బకాయి - బిజెపి లడాయి" పేరుతో పోరాట కార్యాచరణ ను ప్రకటించింది.దానిలో భాగంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శాసనాల సాయిరాం, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నల్గొండ జిల్లా ఇంచార్జ్ సన్నే ఉదయ్ ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లారావు గౌడ్, బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు నకిరికంటి వీరభద్రం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మందా సరస్వతి , బీజేవైఎం ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లమాస శ్రీనివాస్, ఖమ్మం వన్ టౌన్ మాజీ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, ఖమ్మం జిల్లా బీజేవైఎం నాయకులు డీకొండ శ్యామ్ సుందర్, వల్లాల రమేష్, ఎలిశెట్టి మణికంఠ, బట్టు రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...



# హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం అలవాటుగా మారింది

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలు నిబంధనల ఉల్లంఘనలే కాదని, ఇవి అలవాటుగా మారిపోయాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జరగవని, అధికారులు ఆదిలోనే వాటిని అడ్డుకోవడంలో విఫలమవుతున్నారంది. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తూ పోతే ఆస్తిపై హక్కులు లేకపోయినా ప్రైవేట్, ప్రభుత్వ స్థలాల్లో కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉందన్నారు. తప్పు చేసిన వారు మూల్యం చెల్లించాల్సిందేనని, అక్రమ నిర్మాణాల విలువ ఆధారంగా భారీ జరిమానా విధించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది.అక్రమ నిర్మాణాలు సాధారణమయ్యాయి : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్నాంపూర్‌లో నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం పెట్టుకున్న దరఖాస్తును పరిష్కరించకపోవడాన్ని సవాల్ చేస్తూ అరుణా అగర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలు చేపట్టడం సాధారణ అంశమైపోయిందన్నారు. అనధికార నిర్మాణాలను తొలగించాలంటూ జీహెచ్‌ఎం సీతో పాటు మున్సిపల్ అధికారులు జారీ చేస్తున్న ఆదేశాలను సవాల్ చేస్తూ ఏటా కొద్ది పిటిషన్లు దాఖలవుతున్నాయని, వాస్తవానికి కూల్చివేత ఆదేశాలు జారీ అయిన తర్వాత వాటిని నిలిపివేయాలని కోరుతూ కూడా పిటిషన్లు వేయడం అలవాటుగా మారిందని హైకోర్టు



పేర్కొంది.2 లక్షల దరఖాస్తులు ఉంటాయేమో : క్రమబద్ధీకరణ దరఖాస్తులు చేసుకుంటూ అవి పెండింగ్‌లో ఉన్నంత కాలం అక్రమ నిర్మాణాలను కూల్చేయ రాదంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ అవుతున్నాయని న్యాయస్థానం పేర్కొంది. 2016లో హైకోర్టులో దాఖలైన ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో జీహెచ్‌ఎంసీ దాఖలు చేసిన కౌంటర్ ప్రకారం అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం 1,38,630 దరఖాస్తులు అందాయని, దీన్ని బట్టి చూస్తే ప్రస్తుతం ఈ దరఖాస్తుల సంఖ్య 2 లక్షలు దాటి ఉండవచ్చని హైకోర్టు అభిప్రాయపడింది.రెండు అంతస్తుల వరకైతే క్రమబద్ధీకరించొచ్చు : అంతస్తులు జీహెచ్‌ఎంసీ చట్టంలోని సెక్షన్ 455, 455ఏ కింద నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఒక్క ఉత్తర్వుతో 100 నుంచి 30 చదరపు గజాల స్థలం కలిగిన వారు నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారని హైకోర్టు పేర్కొంది. నిబంధనల ప్రకారం రెండంతస్తులు మాత్రమే అనుమతి ఉండగా, 3 నుంచి 5 అంతస్తులు నిర్మించి క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకుంటున్నారని హైకోర్టు తెలిపింది. ాశం ఉన్నప్పుడుక్రమబద్ధీకరించవచ్చని, ఉన్నప్పుడు మాత్ర ´మే మాత్ర´మే క్రమబద్ధీకరణ ప్రక్రియకు వీలవుతుందని, దీని ప్రకారం ఒకటి, రెండంతస్తుల వరకు క్రమబద్ధీకరించవచ్చని, ఉన్నప్పుడు మాత్ర ´మే క్రమబద్ధీకరణ ప్రక్రియకు వీలవుతుం దని, దీని ప్రకారం ఒకటి, రెఅంతేగానీ నాలుగైదు అంతస్తుల క్రమబద్ధీకరణ ఆమోదయోగ్యం కాదని న్యాయమూర్తి పేర్కొన్నారు.'రాత్రికి రాత్రే నిర్మాణాలు జరగవు' : పెంట్ హౌస్ పేరుతోనూ అనుమతి కంటే అదనంగా ఒకటి రెండంత స్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, ఆపైన వాస్తు కోసమని కోర్టులను నమ్మించడా నికి నిర్మాణాలు చేపడుతున్నారని న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కొనసాగుతునాయన్నారు. ఇందులో చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే కోర్టుకు వస్తున్నాయన్నారు. అది ఇరుగు పొరుగు వారి ఫిర్యాదులతోనే తెలుస్తున్నాయని, నిర్మాణాలు రాత్రికి రాత్రే జరగవని, ప్రారంభ దశలోనే నిర్మాణాలను నిలిపియాలని ఆశిస్తున్నా, అది ఆచరణలో జరగడం లేదని హైకోర్టు పేర్కొంది.అక్రమ నిర్మాణదారుడికి అలవాటుగా మారొచ్చు : అనధికార నిర్మాణాలు నిరంతరాయంగా కొనసాగితే సమాజానికి తప్పుడు సందేశాలు వెళతాయని, చట్ట ప్రకారం నిర్మించుకుని శిస్తు చెల్లిస్తుంటే, చట్టాన్ని పట్టించుకోని వారు తప్పించుకుంటున్నారనే అభిప్రాయం కలుగుతుందన్న ఆందోళనను హైకోర్టు వ్యక్తం చేసింది. అంతేకాకుండా అక్రమ నిర్మాణదారుడికి ఇది అలవాటుగా మారి, మరో అనధికార నిర్మాణానికి పాల్పడవచ్చని, ఆయా నిర్మాణాలను అడ్డుకోవడానికి పాటు కఠినమైన విధానం ఉన్నట్లు కనిపించడం లేదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

# అదృశ్యమైన ముగ్గురు బాలికలు.. చివరికి కథ సుఖాంతం.




**హైదరాబాద్:** దోమలగూడ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికల అదృశ్యం కేసులో సికింద్రాబాద్ పోలీసులు కీలక పురోగతి సాధించారు. ముగ్గురు చిన్నారులు ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నట్లు గుర్తించి వారిని చాకచక్యంగా కాపాడారు. అనంతరం హైదరాబాద్‌లోని ఓ సఖీ సెంటర్‌కు తరలించి వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. తల్లిదండ్రులు తరచూ గొడవల పడటంతోనే బాలికలు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సికింద్రాబాద్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి వెల్లడించారు.సికింద్రాబాద్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఈ నెల 19న దోమలగూడకు చెందిన ముగ్గురు బాలికలు అదృశ్యమయ్యారు. వారి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి బాలికల కదలికలను గుర్తించినట్లు వెల్లడించారు. హిమాయత్‌నగర్‌లో ఆ రోజు తెల్లవారుజామున 2 గంటలకు ఆటో ఎక్కి కాచిగూడకు చేరుకున్న బాలికలు.. అక్కడి నుంచి మరో ఆటోలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ గేట్ నంబర్-8 వద్దకు వెళ్లారని తెలిపారు. అనంతరం 6వ ప్లాట్‌ఫామ్‌పై సుమారు 10 నిమిషాల పాటు ఉన్నారని పేర్కొన్నారు. ఆ తర్వాత రైల్వే ట్రాక్ దాటి జేమ్స్ స్ట్రీట్ వైపు వెళ్లి లోకల్ రైలులో ప్రయాణించినట్లు సీసీటీవీ ఫుటేజీల ద్వారా గుర్తించామని డీసీపీ చెప్పారు.ఆ తర్వాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దానాపూర్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి ఛత్తీస్‌గఢ్‌లోని ధంకేర్ జిల్లాకు చేరుకున్నట్లు దర్యాప్తులో తేలిందని డీసీపీ వివరించారు. అక్కడ పరిచయం ఉన్న ఓ వ్యక్తి వద్ద బాలికలు ఆశ్రయం పొందారని, పని ఇప్పించాలని అతడిని కోరడంతో అనుమానం వచ్చి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాడని తెలిపారు. దీంతో తెలంగాణ పోలీసులు, అక్కడి పోలీసులతో సమన్వయం చేసుకుని బాలికలను సురక్షితంగా అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం వారిని సఖీ భరోసా సెంటర్‌కు తరలించి వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్‌తో పాటు ఇతర చట్టపరమైన ప్రక్రియలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని ప్రక్రియలు పూర్తయిన అనంతరం మరో రెండ్రోజుల్లో బాలికలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తామని డీసీపీ చెప్పారు.

# పనిమనుషుల నియామకంలో నిర్లక్ష్యం వద్దు:




**హైదరాబాద్, జులై 26:** నగరంలో ఇళ్లలో పనిచేసే వారి జరుగుతున్న దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పనిమనుషుల నియామకంలో యజమానుల అజాగ్రత్తే ఈ నేరాలకు ప్రధాన కారణమని హైదరాబాద్ సిటీ పోలీసులు హెచ్చరించారు. పనిమనుషుల నియామకంలో నిర్లక్ష్యం వద్దని పోలీసులు సూచిస్తున్నారు. గడచిన రెండేళ్లలో నగరవ్యాప్తంగా దాదాపు 565 సర్వెంట్ థెఫ్ట్ కేసులు నమోదైనట్లు పోలీసుల విశ్లేషణలో వెల్లడైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...నమోదైన మొత్తం కేసుల్లో 65 గ్రేవ్ (తీవ్రమైనవి) కాగా, 500 నాన్ గ్రేవ్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, ఒంటరిగా ఉంటున్న విద్యార్థులు, వృద్ధులు ఎక్కువగా ఈ ముఠాల బారిన పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. జోన్ల వారీగా పరిశీలిస్తే జూబ్లీహిల్స్ జోన్‌లో అత్యధికంగా 173 కేసులు నమోదు కాగా, సికింద్రాబాద్‌లో 88, ఖైరతాబాద్‌లో 77, గోల్కొండలో 70, రాజేంద్రనగర్‌లో 63, శంషాబాద్‌లో 49, చార్మినార్ జోన్‌లో 45 కేసులు నమోదయ్యాయి. ఇతర రాష్ట్రాలు, విదేశీ మూలాలున్న ముఠాలు పనిమనుషులుగా ఇళ్లలోకి ప్రవేశించి విలువైన ఆస్తులను దోచుకెళ్తున్నట్లు తేలింది.ఈ నేపథ్యంలో ఇంటి ఓనర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. పనిమనుషులను నియమించుకునే ముందు పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి చేయాలని, వారి ఆధార్ కార్డు, పూర్తి చిరునామా, ఫొటో, గతంలో పనిచేసిన ప్రదేశాల వివరాలను తప్పనిసరిగా సేకరించాలని కోరారు. నెల రోజుల పాటు వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలో ఎంట్రీ రిజిస్టర్లు, పాస్ సిస్టమ్, సీసీ కెమెరాలు విధిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఏ చిన్న అనుమానం వచ్చినా లేదా పనిమనిషి అకస్మాత్తుగా కనిపించకుండా పోయినా వెంటనే పోలీసులకు ం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరం

- సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి అడ్మిన్ జి నరేందర్








**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 26 (పీపుల్స్ న్యూస్):** మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి అడ్మిన్ జి నరేందర్ తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 327 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.255 ద్విచక్ర వాహనదారులు,13 ఆటోలు,55 కార్లు, 04 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 270 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -35 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -22 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆ ల్క హా ల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారంలో 182 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.04 మందికి జరిమానా, జైలు శిక్ష, 02 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,176 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 572 మంది పై కేసు నమోదు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 26 (పీపుల్స్ న్యూస్) :**రోడ్డు భద్రతను నిర్ధారించేందుకు , ప్రమాదాలను నివారించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మద్యం తాగి వాహనాలు నడిపే (మద్యం సేవించి వాహనాలు నడిపిన) వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 572 మంది డ్రైవర్లు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో 475 మంది ద్విచక్ర వాహనదారులు (టూ వీలర్స్), 43 మంది త్రీ-వీలర్ (ఆటో) డ్రైవర్లు, 54 మంది ఫోర్-వీలర్ (కార్లు) మరియు ఇతర వాహన చోదకులు ఉన్నారు. రక్తంలో ఆల్కహాల్ పరిమాణం 30 -- 50: 130 కేసులు, 51 -- 100: 250 కేసులు, 101 -- 150: 102 కేసులు, 151 -- 200: 57 కేసులు, 201 -- 250: 13 కేసులు, 251 -- 300: 15 కేసులు, 300 కంటే ఎక్కువ: 05 కేసులు నమోదు చేయబడ్డాయి. మద్యం తాగి వాహనాలు నడిపే నిబంధనల ఉల్లంఘనలపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశా రు. వాహనదారులు , ప్రయాణికులు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి గుండెపోటు – డాక్టర్లకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోన్

**హైదరాబాద్ :**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హనుమకొండలోని తన నివాసంలో ఈ ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక రోహిణి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు వరంగల్ బయల్దేరారు. రోహిణి వైద్యులతో మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్?లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.వదంతులు అవాస్తవం : పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్య స్థితిని రోహిణి ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. ఆయన ఉదయం గుండెపోటుతో ఆస్పత్రిలో చేరారని, వారు మరణించినట్లు వచ్చిన వదంతులు నిజం కాదన్నారు. గుండెపోటు రావడంతో అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. ప్రస్తుతం అన్ని రకాల మెడికల్ టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై బులిటెన్ విడుదల చేస్తామన్నారు.

"ఆయన ఉదయం గుండెపోటుతో ఆస్పత్రిలో చేరారు. వారు మరణించినట్లు వచ్చిన వదంతులు సత్యం కాదు. గుండెపోటు రావడంతో అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం అన్ని రకాల మెడికల్ టెస్టులు చేస్తున్నాం. అనంతరం సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై



బులిటెన్ విడుదల చేస్తాం" -డాక్టర్ సుధాకర్ రెడ్డి, రోహిణి ఆసుపత్రి సూపరింటిండెంట్‌హైదరాబాద్?కు తరలింపు : మెరుగైన వైద్యం కోసం హనుమకొండ నుంచి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి పెద్ది సుదర్శన్‌రెడ్డిని తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఆయనకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసింది. సుదర్శన్‌రెడ్డి అంబులెన్స్ వెంటే మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు హైదరాబాద్‌కు బయల్దేరారు .సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై కేసీఆర్ ఆరా : మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్యంపై బీఆర్?ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆరా తీశారు. ఆయన వెంటే ఉండి అత్యుత్తమ చికిత్స అందేలా చూడాలిని కేటీఆర్‌ను ఆదేశించారు. ఉదయం నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు కేసీఆర్ వాకబు చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, పార్టీ నేతలు కేటీఆర్, హరీశ్? రావు, వినోద్ రావు జిల్లా నేతలతో కేసీఆర్ ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అప్రమత్తం చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డికి మెరుగైన చికిత్స అందేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆరోగ్య సమాచారాన్ని, మెరుగైన చికిత్స కోసం వారు చేస్తున్న ప్రయత్నాలను డాక్టర్లు కేసీఆర్?కు వివరించారు. ప్రస్తుతం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.వైద్యురాలిని ప్రశంసించిన హరీశ్?రావు : పెద్ది సుదర్శన్ ప్రాణాలు కాపాడేందుకు కృషి చేసిన డాక్టర్ మమతకు మాజీమంత్రి హరీశ్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్దికి పలుమార్లు సీపీఆర్ చేసి గుండె లయ సరిచేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ మమత లాంటి వారు వైద్య వృత్తి ఉన్నతమైనదనడానికి నిదర్శనం అని హరీశ్?రావు అన్నారు. అలాంటి డాక్టర్లు భూమిపై ఉన్న దేవళ్లతో సమానం అని కీర్తించారు. పెద్ది సుదర్శన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు : మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్? ఆసుపత్రి ప్రాంగణంలో బీఆర్?ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతూ సుదర్శన్? రెడ్డి అన్నింటిని అధిగమించి ప్రాణపాయం నువినోద్ కుమార్? ఆసుపత్రి ప్రాంగణంలో ంచి బయటపడ్డారని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ తీసుకెళ్తున్నట్లు చెప్పారు. దీనికోసం ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనికి సుదర్శన్ రెడ్డి అభిమానులు, బీఆర్?ఎస్? కార్యకర్తలు సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఆయనను అంబులెన్సులో హైదరాబాద్?కు తరలిస్తున్నారు. అంబులెన్సు వెంట కేటీఆర్?, హరీశ్?రావులు ఉన్నారు.

# విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం



**హైదరాబాద్, జులై 26:** నీట్ పరీక్ష అంశంపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, ఆప్ విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందా లనే ప్రయత్నం చేస్తున్నాయని ఎంపీ డీకే అరుణ అన్నారు. నీట్ పరీక్ష పేరుతో కొందరు ఉద్దేశపూర్వకంగా దేశంలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు.గతంలో ఎన్నడూ పేపర్ లీక్ జరగనట్లు ఇప్పుడు వ్యవహరిస్తూ రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేందుకు కుట్రపూరితంగా ఈ అంశాన్ని రాజకీయ రంగంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. దేశాన్ని అస్థిరపరిచే లక్ష్యంతోనే ఈ ప్రచారం సాగుతోందని ఆమె ఆరోపించారు.ఈ సందర్భంగా డీకే ఆరుణ మాట్లాడుతూ.. 'కేంద్రం తలుచుకుంటే రేవంత్ ఒక్కరోజు సీఎం కుర్చీలో ఉండరు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల అవినీతి చిట్టా మా దగ్గర ఉంది. అమాయక విద్యార్థులను రెచ్చగొట్టి పబ్బం గడపటం రాహుల్‌కు అలవాటు. కేంద్రం సహకారం లేకుండా.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయలేదు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావిడిలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. జంతర్ మంతర్ దగ్గర ఏం జరిగిందో.. ఎవరు చేయించారో తెలుసు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రం లీకైనప్పుడు అప్పటి బాధ్యులు ఎందుకు రాజీనామా చేయలేదు. గతంలో జరిగిన పేపర్ లీకేజీల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. అమాయక విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందడం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అలవాటైంది. నల్ల దుస్తులు ధరించి గేట్ల ముందు నిలబడటం తప్ప రాహుల్ గాంధీ దేశానికి, విద్యార్థులకు చేసిన మేలు ఏమిటి' అని అన్నారు.

## హైదరాబాద్‌లో నందమూరి బాలకృష్ణను పరామర్శించిన సీఎం చంద్రబాబు




**హైదరాబాద్, జులై 26:** నగరంలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరామర్శించారు. బాలయ్య ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆయన అడిగి తెలుసుకున్నారు. జులై 21న కాకినాడ పోర్ట్‌లో సినిమా షూటింగ్ సందర్భంగా బాలకృష్ణ గాయపడిన సంగతి తెలిసిందే. ఎడమ మోకాలి చుట్టూ ఉన్న కణజాలాల్లోకి రక్తం చేరడంతో వాపు ఏర్పడింది. ఈ విషయాన్ని ఏఐజీ వైద్యులు గుర్తించి.. శస్త్ర చికిత్స చేశారు. అనంతరం బాలయ్య కోలుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఏఐజీలో వెళ్లి.. బాలకృష్ణను సీఎం చంద్రబాబు పరామర్శించారు.

# 'జర చూడండి సారూ' - కొత్త జోన్ ఏర్పాటైనా తీరని ఉద్యోగుల వెతలు

**విశాఖ:** దక్షిణ కోస్తా రైల్వేజోన్ జూన్ 1 నుంచి అమ ల్లోకి వచ్చింది. ఆ వెంటనే వాల్తేరు డివి జన్ విశాఖ డివిజన్ మారింది. కొత్త జోన్‌తో దశాబ్దాల కల సాకారమైనా, ఉద్యోగుల వెతలు మాత్రం తీరడం లేదు. జోనల్ కార్యాలయానికి హెచ్‌వోడీ స్థాయి అధికారులు వచ్చి తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారు. కానీ ఉద్యోగుల సమస్యలను గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.ముఖ్యంగా తూర్పుకోస్తా, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితంగా సిబ్బంది సర్వీసు అంశాలు, సీనియార్టీ, పదోన్నతులు, బదిలీలపై నేటికీ సరైన మార్గదర్శకాలు విడుదల కాలేదు. స్పష్టత లేని నిర్ణయాల వల్ల తమ భవిష్యత్ ఎటు దారితీస్తుం దోనని రైల్వే ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.రెండుగా విడిపోయిన ఉద్యోగు లు: కొత్త జోన్ ఏర్పాటుతో పూర్వ వాల్తేరు




డివిజన్ విశాఖగా మారి దక్షిణకోస్తా జోన్‌లోకి వచ్చింది. మరోవైపు కొత్తవలస-కిరండూల్, కొరాపుట్-రాయగడ మార్గాలను కలిపి రాయ గడ డివిజన్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తూర్పుకోస్తా జోన్‌లోకి మార్చారు. ఈ మార్పుల వల్ల వాల్తేరు డివిజన్?లోని సుమారు 18,00 0ల మంది ఉద్యోగులు రెండుగా విడిపోయారు. వీరిలో దాదాపు 10,000ల మంది విశాఖ డివిజన్‌లోకి, మరో 8000ల మంది రాయగడ డివిజన్‌లోకి వెళ్లారు. ఈ ఏడాది మే 31 వరకు వీరంతా ఒకే డివిజన్ కింద ఉన్నారు. ఆంధ్రాకు బదిలీ కావాల్సిన ఉద్యోగుల నిరీక్షణ : గతంలో వాల్తేరు డివిజన్ లెక్కల్లో సాగిన సీనియార్టీ, పదోన్నతులన్నీ ఇప్పుడు డివిజన్లు మారడంతో తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయి. కొన్నేళ్లుగా ఒడిశాలో పని చేస్తూ ఆంధ్రాకు బదిలీ కావాల్సిన ఉద్యోగుల నిరీక్షణ కొనసా గుతోంది. ప్రస్తుతం రాయగడ డివిజన్‌లోని వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారి కుటుంబాల్లో పిల్లల విద్య, వైద్య అవసరాల కోసం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలపైనే ఆధారపడుతున్నారు. అటువంటి వారికి స్థానిక బదిలీల అవకాశం కల్పించాల్సి ఉంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రైల్వే బోర్డు తక్షణ చర్యలు తీసుకోవాలి.ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి: డివిజన్లు విడిపోయిన సందర్భంలో ఉద్యోగుల నుంచి ఐచ్ఛికాలు స్వీకరించి వారి అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉన్నా అధికారులు ఆ పని చేయలేదు. దీంతో రైల్వే బోర్డు ఛైర్మన్, హెచ్ఆర్ డైరెక్టర్ జనరల్ తక్షణమే చొరవ చూపాలని సిబ్బంది కోరుతున్నారు. రెండు జోన్ల జీఎంలు, కార్మిక సంఘాలతో తక్షణమే ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ఇది ఇప్పుడప్పుడే అయ్యేలా కనిపించకపోవ డంతో బదిలీలు, పదోన్నతులు, సీనియార్టీ అంశాలపై స్పష్టత వచ్చేలా జాయింట్ ప్రొసీజర్ ఆర్డర్ , పరస్పర అవగాహనా ఒప్పందాన్ని అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. అలాగే, రెండు డివిజన్ల పరిధిలోని ఉద్యోగుల వినతులు, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సిబ్బంది డిమాండు చేస్తున్నారు.

# మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలన్న లక్ష్యం, ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఉద్దేశం

: క్రీడల్లో ప్రతిభ ఉందా కానీ సరైన వేదిక లేదని బాధపడుతున్నారా మీ కోసమే రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ) 'అమరావతి ఛాంపియన్ షిప్-2026' పేరుతో రాష్ట్రస్థాయి క్రీడా సంబరాలకు తెరలేపింది. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలనే తేడా లేదు. మట్టిలో మాణిక్యాల్ని వెలికితీయడమే లక్ష్యంగా యువ అథ్లెట్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) సువర్ణావకాశం కల్పిస్తోంది. వారిని జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించేలా చేయడమే ముఖ్యోద్దేశంగా 'అమరావతి ఛాంపియన్‌షిప్-2026' క్రీడా సంబరాలు జరగనున్నాయి. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 3 లక్షల మంది క్రీడాకారులు పాల్గొంటారని అంచనా. ఈ మెగా టోర్నమెంట్‌లో అండర్-17 (బాలురు, బాలి కలు), అండర్-23 (పురుషులు, మహిళలు) వయో విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు.



12 క్రీడాంశాల్లో మూడు విడతలుగా పోటీలు జరుగుతాయి. రెండు విభాగాలు, నాలుగు కేటగిరీల్లో వీటిని నిర్వహిస్తారు. అర్హులు ఎవరంటే: అండర్-17, 23 విభాగాల్లో 12 క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నాయి. బాల, బాలికల విభాగాల్లో వేర్వేరుగా నిర్వహిం చనున్నారు. పోటీల్లో పాల్గొ నాలనుకునే ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులు పుట్టిన తేదీ, వయసుకు సంబంధించిన ధ్రువపత్రాలు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది.ఎంపిక ఇలా:ఎంపిక సమయంలో అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, వయో ధ్రువీకరణ పత్రం తప్పని సరిగా సమర్పిం చాలి.మెగా పీటీఎం కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో మినహా అన్ని చోట్లా ఆదివారం నుంచి ఎంపిక ప్రారంభమై, ఆగస్ట్ 2 వరకూ కొనసా గుతుంది.జిల్లా స్థాయి పోటీలు: ఎంపికైన క్రీడాకారులకు ఆగస్ట్ 5 నుంచి ఆగస్ట్ 15 వరకూ జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయి.రాష్ట్ర స్థాయి పోటీలు: జిల్లా విజేతలకు ఆగస్ట్ 20 నుంచి ఆగస్ట్ 25 వరకూ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తారు.విజేతలకు ఆగస్ట్ 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారు.ప్రయోజనాలు ఏంటంటే: ప్రథమ స్థానానంలో నిలిచిన వారికి రూ.20,000లు, ద్వితీయ స్థానానికి రూ.15,000ల నగదు బహుమతితో పాటు ధ్రువపత్రం ఇస్తారు. అలాగే విజేతలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో 3 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ప్రభుత్వానికి శాప్ ప్రతిపాదనలు పంపింది.12 విభాగాల్లో పోటీలు : ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, యోగా, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి 12 విభిన్న క్రీడాం శాల్లో విడతలుగా ఈ ఎంపికలు సాగుతాయి.

## ఇంద్రకీలాద్రిపై మూడు రోజుల పాటు శాకాంబరీ ఉత్సవాలు.. సర్వం సిద్ధం

**విజయవాడ, జులై 26:** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ ఆలయంలో శాకాంబరీ ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయని దేవాలయం ఈవో శీనా నాయక్ వెల్లడించారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం విజయవాడలో దుర్గ గుడి పాలక మండలి చైర్మన్ బొర్రా గాంధీతో కలిసి ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. దుర్గమ్మను ఇంటి ఆడపడుచుగా భావించి భక్తులు పండించిన మొదటి పంటను సమర్పిస్తారని చెప్పారు. ఇప్పటివరకు 12 వేల టన్నుల కూరగాయలు దాతల నుంచి వచ్చాయని పేర్కొన్నారు.అమ్మకి అలంకరించిన కాయగూర లతో కదంబ ప్రసాదం తయారు చేసి.. ఈ మూడు రోజులు భక్తులకు అందచేస్తామని దుర్గ గుడి ఈవో అన్నారు. మరో వైపు అమ్మవారి దర్శనం కోసం వీఐపీ తాకిడి ఉంటుందని తెలిపారు. అయినా.. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి



దర్శనానికి ఏర్పాట్లు చేశామని వివరిం చారు.జులై 15 నుంచి ఆషాఢ మాసం ప్రారంభమైంది. ఆషాఢ పౌర్ణమి సందర్భంగా జులై 27, 28, 29 తేదీల్లో దుర్గమ్మ దేవాల యంలో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆషాఢమాసం సందర్భంగా తెలంగాణ నుంచి బోనాల సమర్పణకు ఇంద్రకీలాద్రికి భారీగా భక్తులు తరలివస్తున్నారు.

## రాజ్యసభకు ఎంపిక ఉపాధ్యాయ వృత్తికి దక్కిన గౌరవం

**అమరావతి, జులై 26:** రాజ్యసభకు తన ఎంపి క ఉపాధ్యాయ వృత్తికి దక్కిన గౌరవమని ఎంపీ భాష్యం రామకృష్ణ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ పాఠశా లలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తికి దక్కిన అత్యున్నత గుర్తింపుగా భావిస్తున్నానని రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ సాధన చారిత్రాత్మక విజయమని ఆయన అన్నారు. తనపై నమ్మకం ఉంచి రాజ్యసభకు పంపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఉపాధ్యాయుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా సీనియర్ టీచర్ల టెట్ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని.. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా 1.10 లక్షల మంది



విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఇందుకు నిదర్శనమని భాష్యం రామకృష్ణ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులే నాణ్యమైన వి ద్యకు బలమైన ఆధారమని పేర్కొంటూ.. డీ ఎస్సీ అర్హత సాధించిన ఉపాధ్యాయులు ఉత్తమ విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖను మరి త అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మంత్రి లోకేశ్ పనిచేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఉపాధ్యాయుడూ కృషి చేయాలని కోరారు.

## విశాఖ జీవీఎంసీ నిర్లక్ష్యంతో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు - ఆధారాలతో ఫిర్యాదులిస్తున్నా చర్యలు శూన్యం

**విశాఖపట్నం:** విశాఖపట్నంలో అక్రమ నిర్మాణాలు రోజురో జుకూ పెరుగుతున్నా, వాటిని అడ్డుకోవాల్సిన జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం మాత్రం చోద్యం చూస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడతో పాటు గాజువాక, పెందుర్తి పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ప్లాన్ అనుమతులకు విరుద్ధంగా భవనాల నిర్మాణాలు కొనసాగు తున్నాయి. ప్రారంభ దశలోనే నిబంధనల ఉల్లంఘనలను అరికట్టాల్సిన అధికారులు, సిబ్బంది స్పందించకపోవడంతో అక్రమ నిర్మాణాలు పూర్తయ్యే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాదు కాసుల కక్కుర్తితో పట్టించుకోవడం లేదన్న విమర్శలు కూడా వస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా ప్రజల ప్రాణ భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.ఫిర్యాదులకూ స్పందన లేదు : మధురవాడ పైవంతెన సమీపంలోని కృష్ణానగర్




కాలనీలో జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న ఓ భవనంలో సెట్బ్యాక్‌లు వదలకుండా ఇరువైపులా సుమారు 45 అడుగుల ఎత్తులో భారీ స్టీల్ రేకులను ఇనుప రాడ్లతో అమర్చారు. బలమైన గాలులు వీచినప్పుడు అవి ఊడిపడితే తీవ్ర ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.మరోవైపు నరవ పరిధిలో సర్వే నెంబరు 44లో ఓ వ్యక్తి జీప్లస్2 నిర్మాణానికి ప్లాన్ అనుమతులు తీసుకుని, మరో సర్వే నంబరులో 126/1లో నిర్మాణం చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. పరదాలు కప్పి అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. 150 గజాల స్థలంలో ప్లాన్‌కు విరుద్ధంగా సెట్‌బ్యాక్‌లు వదలకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు. గతంలో ఆ భూమి బంజరు భూమిగా రెవెన్యూ అధికారులు నివేదిక ఇచ్చారని ఓ వ్యక్తి ఆర్టీఐ ద్వారా వెలుగులోకి తీసుకొచ్చాడు. అయితే ఇది బంజరు భూమి కాదని, ఏ సర్వేకైనా తాము సిద్ధమని నిర్మాణదారులు చెబుతున్నారు.అక్రమాలపై నిఘా కరువు : గాజువాక కణితి రోడ్డులోని సర్వే నెంబరు 72లోని గెడ్డ భూమిలో రాత్రికి రాత్రే పక్కా నిర్మాణాలు వెలుస్తున్నా వాటిని నిలువరించే ప్రయత్నం కనిపించడం లేదు. అంతేకాదు వాటికి అనుమతులున్నాయంటూ నిర్మాణదారులు చెబుతుండటం గమనార్హం. అనధికార నిర్మాణాల కారణంగా సహజ నీటి ప్రవాహ మార్గాలు కుంచించుకుపోయి, ఎగువ నుంచి వచ్చే మురుగు ముందుకెళ్ల లేక, వర్షాకాలంలో ముంపు సమస్య మరింత తీవ్రంగా మారుతోందని స్థానికులు చెబుతు న్నారు.పెందుర్తి జోనల్ కార్యాలయం వేపగుంటలో ఉండటంతో శివారులో ఉన్న సత్తివానిపాలెం, నరవ, కోట నరవ, గవరజగ్గయ్యపాలెం ప్రాంతాలకు ప్రణాళిక కార్యదర్శులు వెళ్లడం లేదు. నాలుగు గ్రామాలకు మూడు సచివాలయాలు ఉండగా, ఒక్కరే ప్రణాళిక కార్యాదర్శి ఉండటంతో క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగడం లేదని సమాచారం. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకోవాల్సిన జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వైఎస్ షర్మిలకు సర్జరీ.. త్వరగా కోలుకోవాలంటూ చంద్రబాబు, పవన్, లోకేష్ ట్వీట్లు

**అమరావతి, జులై 26:** ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు వైద్యులు సర్జరీ నిర్వహించారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇటీవల తనకు పొత్తికడుపు శస్త్రచికిత్స నిర్వహించారని.. ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నట్టు షర్మిల ట్వీట్ చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తన ఆరోగ్యం గురించి ఆరా తీసిన వారికి.. త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన శ్రేయోభిలాషులకు షర్మిల కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి ఆత్మీయత, మద్దతు, ప్రార్థనలు తనకు కొండంత అండగా నిలిచాయంటూ.. ఒక ప్రైవేట్ ఆసుపత్రి గదిలో విశ్రాంతి తీసుకుంటున్న తన ఫోటోను పంచుకుంటూ ఆదివారం ఉదయం షర్మిల పోస్ట్ చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సహా పలువురు రాజకీయ నేతలు ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేశారు."శ్రీమతి వై.ఎస్. షర్మిల గారు



త్వరగా, పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా ను. ఆమె మంచి ఆరోగ్యం కోసం ప్రార్థిస్తూ, ఆమెకు ధైర్యం, త్వరగా ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటున్నాను.".. చంద్రబాబు నాయుడు"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల గారికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తై, వేగంగా కోలుకుంటున్న మీరు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా ప్రజా జీవితంలోకి రావాలని కోరుకుం టున్నా ను.'పవన్ కళ్యాణ్"షర్మిల గారు, మీరు త్వరగా కోలుకుంటున్నా రని తెలిసి సంతోషంగా ఉంది. మీరు త్వరగా, పూర్తిగా కోలుకోవాలని వహించ ండి, మీరు త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా జీవితంలోకి రావాలని కోరుకుం టున్నాను."..నారా లోకేష్మరోవైపు నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యా ప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. అయితే ఏపీసీసీ చీఫ్ షర్మిల ఇందులో కనిపిం చకపోవటంపై చర్చ జరిగింది. అయితే ఈ అంశాలపై సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు స్పందిస్తూ వచ్చారు షర్మిల. ఆపరేషన్ కారణంగానే ఆమె క్షేత్రస్థాయి పోరాటాల్లో కనిపించలేదని.. షర్మిల తాజా ట్వీట్‌తో వెల్లడైంది.

## ముద్రగడ ఉద్యమంతోనే టీడీపీ అధికారాన్ని కోల్పోయింది

**గుంటూరు:** మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన కాపు ఉద్యమంతోనే 2019లో టీడీపీ అధికారం కోల్పోవాల్సి వచ్చిందని ఆ పార్టీ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాష్ట్ర కాపు జేఏసీ ఆధ్వర్యంలో గుంటూరులో శనివారం ముద్రగడ సంతాపసభ జరిగింది. ఎమ్మెల్యే బోండా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదు కోట్ల మందిలో కోటి మందికి పైగా



బలిజ, తూర్పుకాపులు, ఇతర కాపు వర్గాలు ఎటువైపు మొగ్గుచూపితే అటు వైపే అధికారం వస్తుందని తెలిపారు. కొన్ని దుష్ప్రచారాల కారణంగా 2019లో ముద్రగడ చేసిన ఉద్యమం కారణంగా టీడీపీ అధికారం కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం కాపుల్లో అలజడి మొదలైందని, కాపుల ఆక్రందనలను ప్రభుత్వం పట్టించుకోవాలని సూచించారు. కాపుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, రాష్ట్రంలో దామాషా ప్రకారం 25 శాతం జనాభా ఉన్న కాపులకు నిధులు, పదవులు దక్కాల్సిందేనన్నారు. అది కాపుల న్యాయమైన ఆకాంక్షేనని స్పష్టం చేశారు. త్వరలో విజయవాడలో ముద్రగడ పద్మనాభం విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ముద్రగడ పద్మనాభం మాట ఇస్తే తప్పరని తెలిపారు.

సోమవారం, జూలై 27, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# ‘కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి’- విజయ్ దివస్ వేళ ప్రధాని మోదీ నివాళి

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత సాయుధ దళాల వీర జవాన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళు లర్పించారు. దేశ భద్రత కోసం అసాధారణ ధైర్యసాహసాలు, అంకితభావంతో పోరాడిన సైనికుల పట్ల యావత్ దేశం కృతజ్ఞతాభావంతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ, కార్గిల్ యుద్ధ వీరుల పరాక్రమాన్ని స్మరించుకున్నారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్ భూభాగాన్ని రక్షించేందుకు వారు కనబరిచిన శౌర్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తుందని తెలిపారు.



మన మాతృభూమి రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన ఆ వీర యోధలకు నివాళులు అర్పిస్తున్నాని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్?లో పోస్ట్ చేశారు. వారి సాటిలేని ధైర్యసాహసాలు, అచంచలమైన సంకల్పం, దేశభక్తి భావి తరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అన్నారు. వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత భద్రత కోసం అసాధారణ ధైర్యం, అంకితభావం ప్రదర్శించిన మన వీర సైనికులకు దేశం తన కృతజ్ఞతను తెలియజేస్తోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో వారు కనబరిచిన పరాక్రమం ఎప్పటికీ జాతీయ గర్వానికి ప్రతీకగా నిలుస్తుంది. 1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల దేశభక్తి, విధి నిర్వహణలో వారి నిబద్ధత భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుంది. దేశం కోసం చేసిన వారి త్యాగాన్ని భారత ప్రజలు ఎప్పటికీ మరువలేరు" అని ప్రధాని పేర్కొన్నారు.

చొరబాటుదారుల ఉద్దేశం ఇంకా మారలేదు : రాజ్‌నాథ్ సింగ్మరోవైపు 1999 కార్గిల్ యుద్ధం తర్వాత కూడా చొరబాటు దారుల ఉద్దేశంలో ఎలాంటి మార్పు రాలేదని, ప్రాక్సీ యుద్ధం, చొరబాట్ల వంటి మార్గాల ద్వారా భారత్‌ను అస్థిరపరిచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే అలాంటి ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్గిల్ విజయ్ దివస్ వార్షికోత్సవం సందర్భంగా శనివారం లద్దాఖ్‌లోని ద్రాస్ వద్ద సైనికుల కోసం ఏర్పాటు చేసిన ‘శౌర్య భోజ్’ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.దేశ రక్షణ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజ్?నాథ్ అన్నారు. సాయుధ దళాల ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సైన్యానికి అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, అత్యుత్తమ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.అత్యుత్తమ సైన్యంగా ఎదుగుతాయనే పూర్తి ‘ఆత్మనిర్భర్ భారత్’ లక్ష్యంతో రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నామని, ఈ దిశగా భారత సాయుధ దళాలు ప్రపంచంలోనే అత్యుత్తమ సైన్యంగా ఎదుగుతాయనే పూర్తి విశ్వాసం తనకు ఉందని పేర్కొన్నారు.'దేశభక్తే సైనికుల అసలైన బలం'కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగాలను రాజ్‌నాథ్ సింగ్ స్మరించుకున్నారు. అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ ఆక్సిజన్, తీవ్ర చలిని లెక్కచేయకుండా భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్న వీర జవాన్ల ధైర్యసాహసాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా, గర్వంగా జీవిస్తున్నారని కొనియాడారు. ద్రాస్‌లో ఉండటం తనకు ఎంతో గర్వకారణమని, అక్కడ అనుభవిస్తున్న భావోద్వేగాలను మాటల్లో చెప్పలేనని అన్నారు. భారత సైనికుల్లో ఉన్న దేశభక్తి, అంతర్గత ధైర్యసాహసాలే వారి గొప్ప బలమని పేర్కొన్నారు. ఈ విలువలు ఉన్నంతకాలం ప్రపంచంలో ఏ శక్తీ భారత్‌పై చెడు దృష్టి పెట్టే సాహసం చేయలేదని, చేయదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఆపరేషన్ విజయ్‌తో చారిత్రక విజయం 1999 మే నెలలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) దాటి చొరబాటుదారులు కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన శిఖరాలను ఆక్రమించారు. శ్రీనగర్-లేహ్‌ను కలిపే జాతీయ రహదారి-1ఏను దెబ్బతీయాల న్న ఉద్దేశంతో ఈ చొరబాటు జరిగినట్లు అప్పట్లో వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో భారత సైన్యం ‘ఆపరేషన్ విజయ్’ పేరుతో ప్రతిదాడి ప్రారంభించింది. అత్యంత క్లిష్టమైన పర్వత ప్రాంతాల్లో రెండు నెలలకు పైగా సాగిన సైనిక చర్యల్లో భారత జవాన్లు అడుగడుగునా పోరాడి, ఆక్రమిత ప్రాంతాలన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకున్నారు. జులై 26, 1999న ఆపరేషన్ విజయవంతంగా ముగియడంతో ఆ రోజును ప్రతి ఏడాది కార్గిల్ విజయ్ దివస్‌గా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.

# అమిత్ షాకి రాహుల్ గాంధీ ఘాటు లేఖ



ఢిల్లీ :విద్యార్థులపై దాడి ఘటనకు సంబంధించి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఘాటు లేఖ రాశారు. జూలై 20న శాంతియుత నిరసన తెలు పుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్, బాష్ప వాయువు ప్రయోగాన్ని తీవ్రంగా ఖండించారు. నిరసనకారులపై పెల్లెట్ తుపాకులు వాడటం అత్యంత దిగ్భ్రాంతికరమని లేఖలో పేర్కొన్నారు. పెల్లెట్ దాడి వల్ల 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచాబ్ తీవ్రంగా గాయపడ్డారని వెల్లడించారు. కంటి చూపు పోయే ముప్పును ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులపై బలప్రయోగానికి, పెల్లెట్ గన్‌ల వాడకానికి ఎవరు అనుమతిచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను లాఠీలతో కొట్టిన సివిల్ డ్రెస్ వ్యక్తులు పోలీసులా? లేక వాలంటీర్లా? అని లేఖలో సూటి ప్రశ్న సంధించారు.నిరసనల్లో యువతులు సహా వందల మంది గాయపడ్డారని రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుత నిరసన అనేది ప్రజాస్వామ్యానికి మూలమని రాహుల్ గాంధీ అన్నారు. నిరసనకారుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. బలప్రయోగానికి దిగే బదులు సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని అన్నారు. నిరసనల్లో బలప్రయోగానికి పోలీసులు దిగడానికి కారణం ఎవరో చెప్పాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం సమాధానాలు చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. రేపు పార్లమెంటు సమావేశం జరగనున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఎన్నికల్లో పోటీ చేయను.. సిద్ధరామయ్య సంచలన నిర్ణయం..



**కర్ణాటక** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ‘ఈ రోజుల్లో రాజకీయ రంగం కలుషితమైపోయింది. నేను 2028 విధానసభ ఎన్నికలలో పోటీ చేయను. కానీ, క్రియాశీల రాజకీయాల్లోనే ఉంటాను. ప్రజల కష్టసుఖాలలో వారికి తోడుగా నిలిచి.. వారి గొంతుకగా మారతాను. మరోసారి ఎన్నికల్లో పోటీ చేయాలని వరుణ నియోజకవర్గ ప్రజలు నన్ను ఒత్తిడి చేస్తున్నారు. కానీ, నేను ఇకపై ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నాను’ అని అన్నారు.

# ఇది కేవలం ఆరంభం మాత్రమే వాళ్లందరికీ థ్యాంక్స్

నీట్ పేపర్ లీక్ వివాదం వేళ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంలో కీలక పాత్ర పోషించిన కాక్రోచ్ జనతా పార్టీ మద్దతుదారులకు దాని వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కృతజ్ఞతలు తెలిపారు. 37 రోజుల పాటు సాగిన తమ ఆందోళనలకు మద్దతు అందించడం వల్లే యువతకు ఈ భారీ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ఒక వీడియో పోస్ట్ చేశారు. ఈ సుదీర్ఘ పోరాటం తమ బృందానికి ఎంతో సవాలుతో కూడుకున్నదని చెప్పారు. విమర్శలు, సందేహాలు ఉన్నప్పటికీ ఉద్యమానికి అండగా నిలిచిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనేక వారాలుగా నిరంతర కార్యకలాపాల తర్వాత తాను ఎట్టకేలకు హాయిగా విశ్రాంతి తీసుకోగలిగానని అన్నారు. అయితే, ఆందోళనలు విరమించడంతో ఉద్యమం ముగిసినట్లు కాదని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అభిజీత్ దీప్కే చెప్పారు."ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. ఎట్టకేలకు నేను ప్రశాంతంగా నిద్రపోగలిగాను. ‘తర్వాత ఏం చేయాలి?’, ‘ఈ సాయంత్రానికి ఏం జరుగుతుందో, జరగదో’ అనే ఆందోళన లేకుండా నా బెడ్?రూమ్?లో నిద్రలేచాను.





ఇప్పుడు ఎలాంటి ఆందోళన లేదు. గత 37 రోజుల్లో మేము ఎదుర్కొన్న పరిస్థితులు నిజంగా చాలా కష్టమైనవి. ఇది నాకు మాత్రమే కాదు, మా బృందం మొత్తానికి ఏమాత్రం సులభం కాదు. అందరూ మమ్మల్ని సందేహిస్తున్న సమయంలో మాకు మద్దతునిచ్చిన, మాపై నమ్మకం ఉంచిన ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ మద్దతు లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. శనివారం జంతర్ మంతర్ వద్ద కృతజ్ఞతలు చెప్పడానికి వేచి ఉన్న వారందరినీ నేను కలవలేకపోయాను. దీనికి నేను నిజంగా క్షమాపణలు కోరుతున్నాను. ఎందుకంటే నాకు టైఫాయిడ్, తీవ్రమైన జ్వరం ఉంది. అందుకే నేను ఇంటికి రావాల్సి వచ్చింది. ఈ దేశం కోసం మీరు చేసిన పనిని నేను నిజంగా అభినందిస్తున్నాను. మీ అందరినీ నేను ఎంతో ప్రేమిస్తున్నాను. మీరు లేకపోతే మేము దీనిని సాధించలేకపోయేవాళ్లం. మీ అందరికీ సెల్యూట్. మీరు మమ్మల్ని విమర్శించకపోయి ఉంటే, మమ్మల్ని ప్రశ్నించకపోయి ఉంటే, బహుశా మేము మమ్మల్ని మేము మెరుగుపరచుకునే అవకాశం పొందేవాళ్లం కాదు. మీ విమర్శలు, ప్రశ్నల వల్లే మేము మమ్మల్ని మెరుగుపరచుకోగలిగాము. అందుకే మేము ఆశించిన ఫలితాలను సాధించగలిగామని నేను భావిస్తున్నాను. నేను మొదటి నుంచి చెబుతున్నట్లుగా ఇది కేవలం ఆరంభం మాత్రమే. ‘కాక్రోచ్ జనతా పార్టీ’కి ఇంకా సుదీర్ఘ ప్రయాణం ఉంది, కచ్చితంగా మేము చాలా దూరం వెళ్తాము.

# పాక్ చేసే ఎలాంటి దుస్సాహసానికైనా ఊహించని స్థాయిలో బదులిస్తాం

న్యూ ఢిల్లీ :పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా, అది ఊహించని స్థాయిలో భారత్ ప్రతిస్ప ందించే సామర్థ్యం కలిగి ఉందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. భారత సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ప్రతి కుట్రకు ఇదే సమాధానమని హెచ్చరించారు. కార్గిల్ విజయ్ దివస్ 27వ వార్షికోత్సవం సందర్భంగా లద్దాఖ్ ద్రాస్ సెక్టార్‌లోని యుద్ధ స్మారకం వద్ద రాజ్ నాథ్ సింగ్ పుష్పగుచ్ఛం సమర్పించి వీర జవా న్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వ హించిన కార్యక్రమంలో కార్గిల్ యుద్ధ స్మారక వర్చువల్ పోర్టల్‌ను కూడా ఆయన ప్రారంభి ంచారు. అనంతరం మాట్లాడుతూ భారత సైనికుల ధైర్యసాహసాలను కొనియాడారు.కార్గి ల్ యుద్ధం కేవలం సైనిక, దౌత్య విజయం మాత్రమే కాదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత జవాన్ల అజేయ సాహసం, అసాధారణ వీరత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన పరాక్రమం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, ప్రతి భారతీయుడు గర్వపడే విజయమని కొనియాడారు. ఇక ఇటీవల ‘ఆపరేషన్ సిందూర్’ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దానిని గుర్తు చేసుకున్నారు. ఆ ఆపరేషన్‌లో భారత సైనికులు, అధికారులు ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చే శక్తులకు మరచిపోలేని గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్‌పై ఎలాంటి దుష్ప్రయత్నం జరిగినా దానికి మరింత కఠినంగా బదులిచ్చే శక్తి దేశానికి ఉందని స్పష్టం చేశారు. భారత సార్వభౌమత్వాన్ని సవాలు చేసే ప్రతి చర్యకు ఇదే ఫలితం ఉంటుందని ఈ వేదిక నుంచే స్పష్టమైన సందేశం ఇస్తున్నానని పేర్కొన్నారు. దేశ ఐక్యతకు అమరులే నిదర్శనంకార్గిల్ యుద్ధ స్మారక స్థూపాన్ని పరిశీలిస్తే అది మొత్తం భారతదేశానికి ప్రతిబింబంగా కనిపిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిమాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, తమిళనాడు సహా దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన అమర జవాన్ల పేర్లు అక్కడ కనిపిస్తాయని చెప్పారు. దేవాలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చిలకు వెళ్లే వివిధ మతాలకు చెందిన సైనికులు దేశ రక్షణ కోసం ఒకటిగా పోరాడి ప్రాణత్యాగం చేశారనియాత్రలకు ప్రసిద్ధి చెందితే, పాకిస్తాన్ ప్రాక్సీ గుర్తు చేశారు. దేశాన్ని విభజించాలని కలలు కనే వారు ఈ అమరుల పేర్లు చెక్కిన గోడను చూడాలని, అదే వారి కుట్రలకు సమాధానమని వ్యాఖ్యానించారు. ‘భారత్ సెమీకండక్టర్లను తయారు చేస్తుంటే, పాకిస్తాన్ ఆత్మాహుతి దళాలను ఉత్పత్తి చేస్తోంది. భారత్ అంతరిక్ష యాత్రలకు ప్రసిద్ధి చెందితే, పాకిస్తాన్ ప్రాక్సీ మిషన్లను నడుపుతోం ది. భారత్ అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపుతుంటే, పాక్? మాత్రం సరిహద్దు దాటించి ఉగ్రవాదులను పంపడంలో నిమగ్నమై ఉంది. భారతదేశం ప్రపంచానికి సాఫ్ట్‌వేర్‌ను అందిస్తుంటే, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని సరఫరా చేస్తోంది. భారతదేశం డేటా సెంటర్లను నిర్మిస్తు ంటే, పాకిస్తాన్ రాడికలైజేషన్ కేంద్రాలను నిర్మిస్తోంది. భారతదేశం యూపీఐ ద్వారా ప్రపంచాన్ని అనుసంధానిస్తుంటే, పాకిస్తాన్ హవాలా ద్వారా ఉగ్రవాదాన్ని అనుసంధానిస్తోంది. మన మార్గాలు వేరు. పాకిస్తాన్ తన దుష్ట పన్నాగాలతో మన పురోగతికి ఆటంకం కలిగించడానికి ప్రయత్నిస్తే, మన ధైర్యవంతులైన సాయుధ దళాలు తగిన విధంగా సమాధానం ఇవ్వడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి’ అని రాజ్?నాథ్ సింగ్ అన్నారు. అంతకుముందు ఎక్స్ వేదికగా కూడా రాజ్‌నాథ్ సింగ్ కార్గిల్ అమరులకు నివాళులర్పించారు. 1999లో కార్గిల్ పర్వత శిఖరాలపై దేశ రక్షణ కోసం అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణత్యాగం చేసిన ప్రతి సైనికుడికి దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. భారత సాయుధ దళాల అచంచల ధైర్యం, త్యాగం, దేశభక్తి భావితరాలకు దేశసేవ, విధి నిర్వహణ, మాతృభూమి కోసం సర్వస్వం అర్పించే స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.



# యూపీలో పొత్తుకు సిద్ధమే: ఒవైసీ



న్యూ ఢిల్లీ :యూపీలో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇతరులతో జట్టు కట్టేందుకు తాను సిద్ధమేనని అన్నారు. చర్చలకు ఇదే సమయమని, ఆలస్యం కాకముందే స్పందించాలని సమాజ్‌వాదీ పార్టీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మొరాదాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ ఈ కామెంట్స్ చేశారు.‘యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోని రావాలని మజ్లిస్ పార్టీ కోరుకోవట్లేదు. కాబట్టి ఇతరులతో చేతులు కలిపేందుకు నేను సిద్ధంగానే ఉన్నాను. కూటమి ఏర్పాటుకు నేను రెడీనే. చర్చలకు ఇదే సమయం. ఎన్నికలయ్యే వరకూ జాప్యం చేసి ఆ తరువాత బాధపడొద్దు’ అని ఆయన వ్యాఖ్యానించారు.‘నేను పోటీ చేస్తే మీకు నష్టం జరుగుతుందని అంటున్నారుగా. కాబట్టి మీతో కలిసి పోరాడేందుకు నేను సిద్ధం. న్యాయం, గౌరవం కోసమే మేము పోరాడుతున్నాము. మాకు సమానత్వం కావాలి. అఖిలేష్ ఒక కుర్చీపై కూర్చుంటే నేను ఎదురుగా మరో కుర్చీపై దర్జాగా కూర్చుని హక్కులు, న్యాయం గురించి మాట్లాడతా’ అని ఒవైసీ అన్నారు. తాము ఏ మతానికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.ఈ కామెంట్స్‌పై బీజేపీ ఘాటుగా స్పందించింది. ఓటు బ్యాంకు రాజకీయాలు అంటే ఇవేనని ఎద్దేవా చేసింది. ఒవైసీ, అఖిలేష్ యాదవ్ ఇద్దరు ఒకే నాణేనికి రెండు వైపుల వంటి వారని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా వ్యాఖ్యానించారు.

# అడవిలో తప్పిపోయిన 23 మంది అధికారులు.

అస్సాం:అస్సాంలోని దిమా హసావో జిల్లాలో రెండు రోజుల క్రితం గల్లంతైన అటవీశాఖ అధికారులు, సిబ్బంది కథ సుఖాంతమైంది. అధికారిక విధుల్లో భాగంగా అడవిలోకి వెళ్లిన 23 మంది అటవీ అధికారులు, ముగ్గురు సహాయక సిబ్బంది సహా మొత్తం 26 మంది సురక్షితంగా ఉన్నట్లు ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి జయంత మల్లబారువా ఆదివారం అధికారికంగా వెల్లడించారు. అసలు పూర్తి వివరాల్లోకి వెళ్తే...మా హసావో, కర్బి ఆంగ్లాంగ్, నాగాలాండ్ సరిహద్దు ప్రాంతాల్లోని దట్టమైన అడవుల్లో అధికారులు తరచూ పెట్రోలింగ్, కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తుంటారు. అలానే ఈ 23 మంది అటవి అధికారుల బృందం కూడా శుక్రవారం పెట్రోలింగ్, కూంబింగ్ ఆపరేషన్లతో పాటు అధికారిక అటవీ సర్వే నిర్వహించేందుకు వెళ్లింది. అయితే ఆ ప్రాంతంలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ సరిగ్గా లేకపోవడంతో ఉండటంతో శుక్రవారం నుంచి అధికారులతో వారికి సంబంధాలు తెగిపోయాయి. రెండు రోజుల పాటు సిబ్బంది ఆచూకీ లభించకపోవడంతో పెద్దఎత్తున గాలింపు చర్యలను చేపట్టింది. లాంగ్టింగ్ రేంజ్, మందర్‌దిసా రేంజ్, హాతిఖోలా రేంజ్, కమ్యూనికేషన్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని, గాలింపు చర్యల ద్వారా బృందాన్ని గుర్తించి సురక్షిత ప్రాంతానికి చేర్చామని ఆయన వెల్లడించారు. సిబ్బంది అందరూ క్షేమంగా తిరిగిరావడంతో అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.


# నియంతృత్వ పోకడలతో ఏదీ సాధించలేం

మహారాష్ట్ర, జులై 26: సమస్యలు ఏవైనా సరే హింస ద్వారా కాకుండా శాంతియుతమైన చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పరిణామాలపై, విద్యార్థుల నిరసనలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వాలకు, నాయకుల మొదటి ధ్యేయం కావాలని ఆయన అన్నారు.ఉద్రిక్తతలు సృష్టించడం.. నియంతృత్వ ధోరణితో ఏమీ సాధించలేమని అన్నా హజారే తెలిపారు. ఇప్పటి వరకు తాను 22సార్లు నిరాహార దీక్ష చేశానని.. ఎన్నడూ హింసను ఆశ్రయించలేదని వెల్లడించారు. శాంతియుత ఆందోళనలే (గ్రామఘెవటబశ్రీ ూతీశీవరం) శాసనపరమైన మార్పులు తీసుకురావడానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.



తాను చేపట్టిన శాంతియుత నిరసనల కారణంగా.. 10 చట్టాలు అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వాలు, నేతలు పౌరుల మాట వినాలని.. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని హజారే సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రెండు అడుగులు ముందుకు వేయాల్సి వచ్చినా.. అది తప్పేమి కాదని పేర్కొన్నారు. మన నిర్ణయాలు ప్రజాప్రయోజనాలకు అనుగుణంగా ఉండటమే ముఖ్యమన్నారు. మంత్రుల రాజీనామా వంటి డిమాండ్లను సైతం శాంతియుత పద్ధతిలో సాధించుకోవాలని ఆయన సూచించారు. హింసాత్మక నిరసనల కంటే శాంతియుత హింసను మాత్రం ఆశ్రయించొద్దని ప్రజలకు, యువతకు, ప్రభుత్వానికి అన్నా హజారే సూచించారు.

# అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!





తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!
ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.
మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు
పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.
దర్శన ఫలం
చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

**ఓం నమః శివాయ**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# యువత నుంచి రాజకీయ నేతలు ఇష్టపడే “లినెన్ ఫ్యాషన్” - ఒరిజినల్ ఎలా గుర్తుపట్టాలో తెలుసుకోండి!



లినెన్ (నార) దుస్తులు నయా ట్రెండ్?గా మారాయి. మధ్య వయస్కులు, రాజకీయ నాయకులు మాత్రమే కాదు, యువతా వీటి వైపు మొగ్గుచూపుతున్నారు. హుందాతో కూడిన లుక్, సౌకర్యం కోసం వీటికి జై కొడుతున్నారు. చాలామంది క్యాజువల్?గానే కాకుండా ఆఫీస్ వేర్?గా, పార్టీ వేర్?గానూ వాడుతున్నారు. ఇలాంటి దుస్తులు ధరిస్తే శరీరానికి బాగా తగులుతుంది. చెమట కూడా పట్టదు. ఏడాది పొడవునా ఉక్కపోత, వేడి వాతవరణం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో వీటి వాడకం బాగా పెరుగుతోంది. ఒకప్పుడు రాజకీయ నాయకులు అంటే ఖద్దరు దుస్తులు మాత్రమే ధరించేవారు. వారు ఇప్పుడు లినెన్?లోకి మారారు.ప్యూర్ లినెన్ : 100% లినెన్?తోనే తయారు చేస్తారు. ధర, నాణ్యత రెండూ ఎక్కువే. త్వరగా ముడతలు పడుతుంది. మెయింటెనెన్స్ ఎక్కువ. ఒకసారికి మించి వేయలేము.కాటన్ బ్లెండ్ : కాటన్, లినెన్ కలిపి తయారు చేస్తారు. ప్యూర్ లినెన్ కంటే మెత్తగా ఉంటాయి. అంతగా ముడతలు పడవు. ధర కాస్త అందుబాటులో ఉంటుంది.సిల్క్ బ్లెండ్ : లినెన్?కు సిల్క్ కలపటం వల్ల వస్త్రానికి ఒక రకమైన మెరుపు వస్తుంది. ఇంట్లో శుభకార్యాలు, పెళ్లిళ్లు, పండగలు లాంటి సందర్భాల్లో ధరించటానికి ఈ దుస్తులు అనువుగా ఉంటాయి. అయితే, ధర చాలా ఎక్కువవిస్కోస్ బ్లెండ్ : ఈ దుస్తులు శరీరానికి అతుక్కుపోయేలా సాఫ్ట్?గా ఉంటాయి. వెస్ట్రన్ డ్రస్సులకు ఇది బాగుంటుంది.తక్కువ బడ్జెట్?లో, ముడతలు ఎక్కువగా పడకూడదనుకుంటే కాటన్ 60 శాతం, లినెన్ 40 శాతం లేదా రెండూ 50 శాతం చొప్పున ఉన్నవి కొనుక్కోవటం మంచిది.ఎలా గుర్తుపట్టాలి? : చేత్తో గట్టిగా నలిపితే వెంటనే ముడతలు పడతాయి. అలా కాకపోతే అది ప్యూర్ లినెన్ కాదని అర్థం. అంతేకాదు, ఈ దుస్తుల్లో అక్కడక్కడ దారాలు కాస్త లావుగా, అసమానంగా కనిపిస్తాయి. వాటిని స్లబ్స్ అంటారు. ఇది లినెన్ సహజ సిద్ధమైన అందం.గ్లోయింగ్ స్కిన్? కావాలా? - ఈ ఫేస్ ప్యాక్స్ ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణు లుఅందుబాటు ధరల్లోనే :40-60 శాతం వరకూ కాటన్ లేదా విస్కోస్?తో బ్లెండ్ చేసిన లినెన్ షర్టులు, కుర్తాలు, ప్యాంట్లు, షార్టులు రూ. 600-రూ.1500 లోపు లభిస్తున్నాయి.
100 శాతం ప్యూర్ లినెన్?తో తయారైన దుస్తులు రూ.1500 -రూ. 4500 లోపు లభిస్తున్నాయి. ప్రొఫెషనల్స్, బ్రాండ్ క్వాలిటీ కోరుకునే వారు వీటి వైపు మొగ్గు చూపుతున్నారు.ఐరిష్/బెల్జియన్ లినెన్ (ఇంపోర్టెడ్ లినెన్?తో) తయారయ్యే ప్రీమియం సూట్లు, డిజైనర్ దుస్తుల ధరల రూ. 5 వేలు లేదా ఆ పైన ఉంటున్నాయి

# కోటి జన్మల పుణ్యఫలం అందించే దక్షిణ కాశీ- కడపలోని ఈ మహిమాన్విత శివక్షేత్రం గురించి తెలుసా?





: తనను ఆశ్రయించిన భక్తుల పాపాలు పోగొట్టి ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు వెలసిన ఎన్నో క్షేత్రాలు పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. మన సనాతన ధర్మం సర్వాధార చైతన్యమే శివుడిని అంటోంది. సాలెపురుగు, సర్పం, ఏనుగు వంటి మూగజీవాలకు కూడా మోక్షాన్ని ప్రసాదించి శివుడు భోళాశంకరుడయ్యాడు. ఈ సకల చరాచర సృష్టి మొత్తం పరమేశ్వరుడు వ్యాపించి ఉన్నాడు. అజ్ఞానంతో మనమే శంకరుని ఉనికి కనిపెట్టలేక ఆలయాలు నిర్మించి పూజోత్సవాలు జరుపుకుంటున్నాం. అందుకే తన భక్తుల కోసం శివుడు అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసాడు.

**దక్షిణ కాశీ ఈ క్షేత్రం**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రం కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల మండల పార్నపల్లెలో వెలసి ఉంది. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు కొలువై పూజలందుకుంటున్నాడు. సాధారణంగా శివుని ఆలయాలు తూర్పు ముఖంగా ఉంటాయి. కానీ కోన మల్లేశ్వరం క్షేత్రంలో మాత్రం శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో శివలింగాన్ని కణ్వమహర్షి ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో కణ్వమహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా తెలుస్తోంది. సీతారామలక్ష్మణులు కూడా తమ వనవాస ప్రాంతంలో ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపినట్లుగా తెలుస్తోంది. కాలక్రమేణా పాండవుల మనవడు, పరీక్షిత్తు మహారాజు కుమారుడైన జనమేజయుడు కోన మల్లేశ్వరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణాన్ని అనుసరించి స్పష్టం అవుతోంది.

**మునులు తపస్సు చేసిన పుణ్య ప్రదేశం**

పూర్వం ఒకానొకసారి ఐదుగురు మునీశ్వరులు తూర్పు నుంచి పడమర వైపుకు ప్రవహించే నదీ తీరంలో తపస్సు చేయాలని భావించి కాలినడకన తిరుమల నుంచి బయల్దేరారు. కడప జిల్లా గండి క్షేత్రం వద్ద పాపాఘ్ని నది తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుండడంతో వారు ఆ నదీ తీరంలో తపస్సు చేసుకుంటూ అక్కడే ఉన్నారు.

‘కోన’ కు చేరుకున్న మునీశ్వరులు
కాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి ‘కోన’ ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

**శివ సాక్షాత్కారం**

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్స్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఆలయ ప్రాంగణంలో చాముండేశ్వరి దేవి, పార్వతి దేవి, హనుమంతుడు, దత్తాత్రేయ స్వామి వంటి దేవీ దేవతల ఉపాలయాలున్నాయి. ముందుగా పరమశివుని దర్శించుకున్న అనంతరం భక్తులు ఈ దేవీదేవతలను కూడా దర్శించుకుంటారు.

**పూజోత్సవాలు**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రంలో కార్తిక మాసంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే మాఘమాసంలో వచ్చే నాలుగు సోమవారాలు, మహాశివరాత్రి పూజలు వీక్షించడానికి స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.
పరమ పవిత్రం కోనేటి స్నానం
కోన మల్లేశ్వరం క్షేత్రంలో ఉన్న పవిత్ర కోనేటిలో ఉన్న నంది నోటి నుంచి నిత్యం జలప్రవాహం ఉంటుంది. ఈ పవిత్ర కోనేటిలో స్నానం చేసి శివుని దర్శించుకుంటే పంచారామాలు, కాశీ క్షేత్రాన్ని దర్శించిన ఫలితం లభిస్తుందని విశ్వాసం.

**కోటి జన్మల పుణ్యఫలం**

కార్తిక మాసం చివరి సోమవారం రోజు మునీశ్వరులు అదృశ్య రూపంలో వచ్చి ఈ కోనేటిలో స్నానం చేసి పరమశివుని పూజిస్తారని విశ్వాసం. అతి ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని సందర్శించి శివయ్యకు పూజలు జరిపిస్తే విద్యాప్రాప్తి, వివాహం, ఉద్యోగం, రుణ విమోచనం, సంతానప్రాప్తి కలుగుతాయని విశ్వాసం. అసలు ఈ క్షేత్ర దర్శనమే కోటి జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం.

ఈ మహిమాన్వితమైన క్షేత్రాన్ని దర్శించి మనం కూడా శివయ్య అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ విషయం.

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!

ఏప్రిల్ 2026 ముగియడంతో, కార్ల తయారీ సంస్థలు తమ విక్రయ గణాంకాలను విడుదల చేశాయి. హ్యుందాయ్, టాటా, మహింద్రా, కియా సానుకూల రీతిలో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించాయి. గత నెలలో, దాదాపు అన్ని కార్ల బ్రాండ్లు 2026 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలలో గణనీయమైన వార్షిక వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ మార్కెట్‌లో టాటా మోటార్స్, మహింద్రా వరుసగా రెండవ, మూడవ స్థానాలను పటిష్ఠంగా నిలబెట్టుకున్నాయి. అయితే హ్యుందాయ్ ఈ నెలలో ఇప్పటివరకు తన అత్యుత్తమ ప్రదర్శనతో మహింద్రాతో ఉన్న అంతరాన్ని తగ్గించుకుంది. మరోవైపు కియా ఇండియా ఏప్రిల్ నెలలో రెండవ తరం కియా సెల్టోస్, సోనెట్‌లకు లభించిన భారీ డిమాండ్?తో కంపెనీ చరిత్రలోనే అత్యధిక హోల్‌సేల్ విక్రయ గణాంకాలను నమోదు చేసింది.1. మారుతి సుజుకి అమ్మకాలు: మొదట మారుతి సుజుకి గురించి మాట్లాడుకుంటే, ఏప్రిల్ 2026లో కంపెనీ దేశీయంగా 187,704 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది సుజుకి చరిత్రలోనే అత్యధిక నెలవారీ అమ్మకాలు. హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, ాఖఎల వంటి వైవిధ్యభరితమైన వాహనాల శ్రేణితో ఈ కార్ల తయారీ సంస్థ విక్రయాల పరంగా మార్కెట్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది.కంపెనీకి కాంపాక్ట్, మిడ్-సైజ్ సెగ్మెంట్ అమ్మకాలు 80,659 యూనిట్లుగా ఉన్నాయి. అదే సమయంలో మారుతి “ఆల్టో ఖ10”, “వాగన్‌ఆర్”, “స-ప్రెస్సో” వంటి చిన్న కార్లు 16,066 యూనిట్ల విక్రయాలకు దోహదపడ్డాయి. మరోవైపు, ఈ నెలలో మారుతి ఇ-విటారా కూడా 2,006 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇందులో దాదాపు 85 శాతం అమ్మకాలు దాని పెద్ద 61సెవొష్ట బ్యాటరీతో కూడిన వేరియంట్ నుంచే వచ్చాయి.2. టాటా మోటార్స్ అమ్మకాలు: దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ విషయానికి వస్తే, ఏప్రిల్ 2026లో ఈ సంస్థ తన రెండవ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సమయంలో కంపెనీ వాహన అమ్మకాల్లో గతేడాదితో పోలిస్తే (ఎమ్ఖతీ-శీఅ-ఎమ్ఖతీ) 30.5 శాతం వృద్ధి నమోదైంది. ఏప్రిల్ 2025లో 45,199 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు ఇప్పుడు దానెక్సాన్, పంచ్ వంటి మోడళ్లకు ఉన్న బలమైన డిమాండ్?తో టాటా మోటార్స్ అమ్మకాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఈ మోడల్‌లో మొత్తం జుఎ (ఎలక్ట్రిక్ వాహనాల) విక్రయాలు 9,150 యూనిట్లుగా నమోదయ్యాయి.3. మహింద్రా ఙ మహింద్రా అమ్మకాలు: ఏప్రిల్ 2025లో విక్రయించిన 52,330 యూనిట్లతో పోలిస్తే, ఏప్రిల్ 2026లో మహింద్రా ఙ మహింద్రా 56,331 యూనిట్ల దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 8 శాతం పెరుగుదలను సూచిస్తుంది. అయితే మార్చి 2026లో విక్రయించిన 60,272 యూనిట్లతో పోలిస్తే, కంపెనీ అమ్మకాలు 6.5 శాతం తగ్గాయి.కంపెనీ గత నెలలోనూ తన మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. టాటా మోటార్స్‌తో దాని అంతరం స్వల్పంగానే ఉంది. దీంతో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్రమైన పోటీ యథాతథంగా కొనసాగుతోంది. ఈ సంస్థ విక్రయాల వృద్ధికి ప్రధానంగా దాని ాఖఎ శ్రేణి ఊతమిస్తోంది. ఇందులో మహింద్రా స్కార్పియో, థార్, శఖఎ రేంజ్ వంటి మోడళ్లు అమ్మకాలను ముందుకు తీసుకెళ్తున్నాయి.4. హ్యుందాయ్ మోటార్స్ అమ్మకాలు: దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యుందాయ్, ఏప్రిల్ 2026లో దేశీయంగా 51,902 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసి, తన నాలుగవ స్థానాన్ని నిలబెట్టుకుంది. హ్యుందాయ్ క్రెటా, వెన్యూ, ఎక్స్టర్ వంటి కీలక మోడళ్లు కంపెనీ అమ్మకాల గణాంకాలలో కీలక పాత్ర పోషించాయి. అంతేకాకుండా, హ్యుందాయ్ గ్రాండ్ ఱ10 నియోస్, ఱ20 వంటి హ్యాచ్‌బ్యాక్‌లకు ఉన్న గిరాకీ కూడా స్థిరంగా కొనసాగింది.
గత నెలలో, హ్యుందాయ్ వెన్యూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్?ను కనబరిచింది. 12,420 యూనిట్లతో హ్యుందాయ్ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ప్రధానంగా ఈ మోడల్ ఇటీవల పొందిన 5-స్టార్ భారత్ చీజాూా భద్రతా రేటింగ్ కారణంగానే ఇది సాధ్యమైందని హ్యుందాయ్ మోటార్ పేర్కొంది.5. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్: టయోటా అమ్మకాల గణాంకాలను క్లావిస్ కూడా మొత్తం విక్రయాలను పెంపొందించడంలో తన వంతు తోడ్పాటును కొనసాగించింది.



# వియత్నాం ప్రమాదంలో గాయపడ్డ కిషోర్ కోలుకోవడం సంతోషం

## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి / విజయవాడ, జూలై 26 :** వియత్నాం సముద్ర తీరంలో ఈ నెల 11న జరిగిన బోటు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆ దేశంలో చికిత్స పొందుతోన్న గెల్లి కిషోర్ ఆరోగ్యంతో కోలుకోవడం సంతోషకరం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోటు ప్రమాదంలో చిక్కుకున్న 30 మంది తెలుగు పర్యాటకులు సురక్షితంగా స్వగ్రామాలకు చేరుకున్నారని.. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురి భౌతికకాయాలను భారత రాయబార కార్యాలయం, వియత్నాం ప్రభుత్వం, స్థానిక తెలుగు సంఘాలు, ఏపీ భవన్ సమన్వయంతో స్వస్థలాలకు తరలించామని మంత్రి తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మచిలీపట్నానికి చెందిన గెల్లి కిషోర్ పరిస్థితి మొదట్లో అత్యంత విషమంగా ఉన్నా ఏపీ భవన్ ప్రత్యేక శ్రద్ధతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని మంత్రి పేర్కొన్నారు. హో చి మిన్ సిటీలోని 'చో రే' ఆసుపత్రిలో 12 రోజుల అత్యవసర చికిత్స అనంతరం కిషోర్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిందని.. వైద్యుల పర్యవేక్షణలో కిషోర్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడి సాధారణ విమానంలో ప్రయాణించే స్థాయికి కోలుకోవడం సంతోషకరం అని మంత్రి తెలిపారు. భారత ఎంబసీ, వియత్నాం ప్రభుత్వం, స్థానిక తెలుగు సంఘాలతో పాటు కిషోర్ కుటుంబ సభ్యులతో నిరంతరం టచ్‌లో ఉంటూ బాధితుడికి ఏపీ భవన్ బృందం పూర్తి వైద్య సదుపాయాలు అందించిందన్నారు. అలాగే ప్రమాదం జరిగిన ఫు కుయోక్ దీవి నుంచి క్షతగాత్రుడికి పూర్తి వైద్య సాయం అందడంతో పాటు కోలుకునే వరకు ప్రతి దశలోనూ సహాయం అందించామని మంత్రి చెప్పారు. క్షతగాత్రుడు ఫు కుయోక్ దీవి నుంచి కోలుకుని ఇంటికి చేరుకునే వరకు భారత ఎంబసీ, వియత్నాం ప్రభుత్వం, స్థానిక తెలుగు సంఘాలతో ఏపీ భవన్ ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తోందని... గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేసి ఈ సహాయక చర్యలను విజయవంతంగా పూర్తి చేశాయని మంత్రి కొండపల్లి తెలిపారు.

# ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయం

## - చేనేత రంగ అభివృద్ధిలో ఆయన కృషి వెలకట్టలేనిది
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: జులై 25, 2026**

స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ చేనేత ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన శ్రీ ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రగడ కోటయ్య చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం సత్యాగ్రహ ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతటా చేనేత కార్మికుల కోసం సహకార సంఘాలను ప్రోత్సహించడంతో పాటు వాటిని వ్యవస్థీకరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. చేనేత రంగ అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి ప్రగడ కోటయ్య చేసిన సేవలు విశిష్టమైనవని.. భారతదేశ చేనేత ఉద్యమ చరిత్రలో ఆయన పేరు సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని పేర్కొన్నారు. కోటయ్య సేవలను భావి తరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

(సమాచార, పౌర సంబంధాల శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా ద్వారా జారీ)

# ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## - భారీ జనసమీకరణతో చారిత్రాత్మక సభ నిర్వహించాలి
## --మంత్రుల సమీక్ష









**భోగాపురం, జూలై 26:**

ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో జీఎంఆర్ అడ్మిన్ బ్లాక్‌లో ఆదివారం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గాల పరిశీలకులు పాల్గొన్నారు.మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ప్రధానమంత్రి సభకు ఉత్తరాంధ్ర వ్యాప్తంగా భారీగా ప్రజలను సమీకరించాలని సూచించారు. ముఖ్యంగా విజయనగరం జిల్లాతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఉదయం 8 గంటలకే ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ అందించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పార్కింగ్ కోసం తగిన ప్రైవేటు స్థలాలను గుర్తించి, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటనలో వీవీఐపీ, వీఐపీ, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక కౌంటర్లు, ప్రత్యేక ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఏర్పాటును సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి 13 వేల మంది బాలికలతో అరకు ధీంసా గిరిజన నృత్యం ద్వారా ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 6 వేల మంది, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 5 వేల మంది, పోలవరం ప్రాంతం నుంచి 2 వేల మంది బాలికలు పాల్గొంటారని చెప్పారు.ఈ సందర్భంగా అధికారులు ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి సమావేశంలో వివరించగా, ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రులు సూచించారు.

# పీజీఆర్ఎస్‌పై స్పందనకు ప్రత్యేక క్యూఆర్ కోడ్

## - ఈ నెల 27న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ..
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: జులై 26, 2026**

ఈ నెల 27వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని.. అదే విధంగా అర్జీదారులు తమ స్పందన తెలియజేసేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అ భిప్రాయాలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు.

# అమ్మ అక్షరదీపం వేల ఆశయాలకు వెలుగు

## - అమ్మ అసోసియేషన్ చేయూతతో ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయండి
## - అమ్మ స్ఫూర్తితో మరింత మంది స్వచ్ఛందంగా ముందుకు రండి
## - పేదల జీవితాల్లో వెలుగులు నింపడంలో భాగస్వాములు కండి
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా - విజయవాడతేదీ: జూలై 25, 2026**

విద్య అనేది ఎవరూ దోచుకోలేని సంపదని.. ఒక విద్యార్థికి అందించే సహాయం ఒక కుటుంబ భవిష్యత్తును వెలిగించే దీపమని... ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) అందించే చేయూతతో విద్యార్థుల కలలకు రెక్కలు వస్తాయని భవితకు భరోసా ఇస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ఆధ్వర్యంలో ఆదివారం నగరం లోని అమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన విద్యార్థినీవిద్యార్థులకు ఉపకార వేతనాలు, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నోట్ పుస్తకాలను పంపిణీ చేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి ఎట్టడం అంటే దేశ భవిష్యత్తును నిర్మించడమని అన్నారు. ప్రభుత్వంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన ఉత్తీర్ణతా శాతం ఇందుకు నిదర్శనమన్నారు. ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డంకిగా మారకుండా వివిధ పథకాల ద్వారా విద్యార్థులకు చేయూత అందిస్తూ, ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలను ప్రభుత్వం విస్తృతం చేస్తోందని పేర్కొన్నారు.

విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విజ్ఞానం, సాంకేతికత, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన విజయానికి మూలస్తంభాలని, నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని అన్నారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్నపీ4 విధానం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా పనిచేస్తోందని వివరించారు. జిల్లాలో దాదాపు 70 వేల బంగారు కుటుంబాలకు 7,000 మంది మార్గదర్శులు ద్వారా చేయూత లభిస్తోందని తెలిపారు. అమ్మ సంస్థ తరహాలో ఎంతోమంది వ్యక్తిగతంగా, సంస్థల పరంగా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కొందరు పారిశ్రామికవేత్తలు కూడా పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చేయి కలుపుతున్నారన్నారు.కుటుంబాలు ఆర్థికంగా బలపడితే పిల్లల చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) అధ్యక్షులు గారపాటి సతీష్ బాబు మాట్లాడుతూ సభ్యుల సహకారం తీసుకుని సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయం అందిస్తున్నామని తెలిపారు.ఈ ఏడాది 425 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలో రూ. 21.30 లక్షలు, రూ. 60 వేల విలవగల నోట్ బుక్స్ ను అందజేస్తున్నామని తెలిపారు. పీ4 కార్యక్రమం కింద విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం 16 లక్షలతో విశ్రాంతి భవనం నిర్మించి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు చేయూత అందించే కార్యక్రమాలను విస్తరిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో బోయపాటి శివరామకృష్ణయ్య నగర పాలక సంస్థ పాఠశాలను 2014 సంవత్సరంలో దత్తత తీసుకుని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న పి 4 కార్యక్రమానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి అన్నే శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జి.వి.సుబ్బారావు, డి.దుర్గాప్రసాద్ సంయుక్త కార్యదర్శి కె.దుర్గా మల్లికార్జునరావు, కార్యవర్గ సభ్యులు టి.రమేష్ బాబు, వై.శివరామకృష్ణ, ఆర్ శ్రీనివాసరావు, పి.వెంకటరావు, సయద్ వలి భాషా, వై.శివరామ కృష్ణ, ఎన్ . సీతారామ ప్రసాద్, టి.సాంబశివరావు, బి.సుధాకర్, కె.వెంకటేశ్వర రావు, గురుజిత్ సింగ్ సహాని, రామ కోటేశ్వరరావు సభ్యులు, మాజీ కార్యవర్గ సభ్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరారీలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి..!

**హైదరాబాద్:** మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి పరారీలో ఉన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసేందుకు ప్రయత్నించగా.. ఆయన అందుబాటులో లేరు. హైదరాబాద్‌లోని రెండు అడ్రస్‌ల్లోనూ ఆయన కనిపించలేదు. గత 2 రోజులుగా ఉదయ్ కృష్ణారెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు.. చివరకు ఆయన పరారీలో ఉన్నారని నిర్ధారించుకున్నారు.



ఆయన కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపడుతున్నారు.హైదరాబాద్ అకాడమీలో తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఇరుక్కున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసేందుకు ప్రయత్నించగా.. ఆయన అందుబాటులో లేరు. హైదరాబాద్‌లోని రెండు అడ్రస్‌ల్లోనూ ఆయన కనిపించకపోవడంతో ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

# హెచ్ఆర్సీ అధికారాలపై స్పష్టత

- ప్రైవేట్ సంస్థలపై విచారణాధికారం లేదన్న హైకోర్టు
- ప్రభుత్వ ఉద్యోగుల వ్యవహారాలకే హెచ్ఆర్సీ పరిమితమని వ్యాఖ్య
- పని ప్రదేశ వేధింపులకు ప్రత్యేక చట్టాలే సరైన మార్గమని సూచన
- కంపెనీ పిటిషన్కు అనుకూలంగా తీర్పు




**హైదరాబాద్, జూలై 26 :** ప్రైవేట్ కంపెనీలు, వాటి ఉద్యోగులపై వచ్చే ఫిర్యాదులను విచారించే అధికారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్కు లేదని తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. హెచ్ఆర్సీ అధికార పరిధి ప్రభుత్వ ఉద్యోగులు, వారి విధుల్లో నిర్లక్ష్యం లేదా ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించిన అంశాల వరకే పరిమితమని స్పష్టం చేసింది. ఈ మేరకు హెచ్ఆర్సీ జారీ చేసిన ఆదేశాలను హైకోర్టు రద్దు చేసింది. వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు మహిళా ఉద్యోగులు పనిప్రదేశంలో వేధింపులు ఎదురయ్యాయని ఆరోపిస్తూ హెచ్ఆర్సీని ఆశ్రయించారు. ఈ ఫిర్యాదులపై హెచ్ఆర్సీ జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ సంబంధిత సంస్థ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం సంబంధిత వాదనలు పరిశీలించింది. ఉద్యోగ వివాదాలు, పనితీరు మదింపు, కార్యాలయ అంతర్గత వ్యవహారాలు యజమాని, ఉద్యోగుల మధ్య పరిష్కరించాల్సిన అంశాలని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి వివాదాల పరిష్కారానికి ఇప్పటికే ప్రత్యేక చట్టాలు, న్యాయపరమైన వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. ఆరోపణల తీవ్రత ఆధారంగా హెచ్ఆర్సీ తన అధికార పరిధిని విస్తరించుకోలేదని స్పష్టం చేసింది. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల వంటి ఫిర్యాదుల పరిష్కారానికి మహిళలపై పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం కింద ఏర్పాటు చేసిన అంతర్గత ఫిర్యాదు కమిటీలను ఆశ్రయించాల్సి ఉంటుందని ధర్మాసనం సూచించింది. సంబంధిత చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న న్యాయపరమైన మార్గాల ద్వారానే బాధితులు న్యాయం పొందాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో హెచ్ఆర్సీ ముందు పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను కొట్టివేస్తూ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్ను హైకోర్టు అనుమతించింది. అయితే బాధితులకు ఇతర చట్టపరమైన మార్గాల్లో న్యాయం కోరే హక్కు పూర్తిగా కొనసాగుతుందని తీర్పులో స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన ఉద్యోగ వివాదాలు, పనిప్రదేశ వేధింపుల అంశాల్లో హెచ్ఆర్సీ అధికార పరిధిపై స్పష్టత వచ్చినట్లు న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇటువంటి ఫిర్యాదులు సంబంధిత ప్రత్యేక చట్టాలు, చట్టబద్ధ కమిటీల ద్వారానే పరిష్కరించాల్సి ఉంటుందని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది.

# మన్ కీ బాత్ స్ఫూర్తిదాయకం



- మల్కాజిగిరిలో కార్యక్రమం వీక్షించిన పార్టీ నేతలు
- దేశ విజయాలను ప్రస్తావించిన ప్రధానమంత్రి
- జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై పిలుపు
- దేశీయ చేనేతకు అండగా నిలవాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 26 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 136వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని మల్కాజిగిరి లోక్సభ సభ్యుడు ఈటల రాజేందర్తో పాటు భారతీయ జనతా పార్టీ మాజీ సైనికుల విభాగం సభ్యులతో కలిసి వీక్షించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తెలిపారు. దేశ ప్రజలకు దిశానిర్దేశం చేసే వేదికగా మన్ కీ బాత్ కార్యక్రమం నిలుస్తోందని, సమాజంలో సానుకూల మార్పులకు ఇది ప్రేరణగా ఉంటోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానమంత్రి రక్షణ, అంతరిక్షం, క్రీడలు, విద్య తదితర రంగాల్లో భారత్ ఇటీవల సాధించిన విశిష్ట విజయాలను ప్రస్తావించారని రామచందర్ రావు తెలిపారు. ప్రపంచ వేదికపై భారతదేశం మరింత బలంగా నిలుస్తోందని, శాస్త్ర సాంకేతిక రంగం నుంచి క్రీడల వరకు ప్రతి విభాగంలో దేశ యువత ప్రతిభ కనబరుస్తున్న విషయాన్ని ప్రధానమంత్రి ఉదాహరణలతో వివరించారని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా జల సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని, ప్రతి ఇంటా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, ప్రకృతి అనుకూల జీవన విధానాలను అలవర్చుకోవాలని సూచించిన విషయాలను ఆయన గుర్తు చేశారు. దేశీయ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా మన సంప్రదాయ వారసత్వాన్ని కాపాడటంతో పాటు లక్షలాది మంది నేత కార్మికులకు ఉపాధి భద్రత కల్పించవచ్చని ప్రధానమంత్రి చేసిన పిలుపును ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని రావ ంచందర్ రావు కోరారు. స్థానికంగా తయారయ్యే వస్త్రాలను వినియోగించడం దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా బలాన్నిస్తుందని తెలిపారు. మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి సామాన్య ప్రజలతో నేరుగా మమేకమవుతూ దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే అంశాలను నిరంతరం ప్రస్తావిస్తున్నారని రామచందర్ రావు అన్నారు. ప్రజల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, దేశభక్తిని పెంపొందించే సందేశాలు ఈ కార్యక్రమంలో ప్రతిసారి ఉంటాయని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగాలంటే ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రధాన మంత్రి సూచించిన జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం వంటి అంశాలను నిత్య జీవితంలో అమలు చేయాలని రామచందర్ రావు పిలుపు నిచ్చారు. సమష్టి కృషితోనే వికసిత భారత లక్ష్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

# బాలభరోసాతో భరోసా

- సాధన సంస్థను సందర్శించిన దామోదర రాజనర్సింహ
- మేధో వైకల్యం ఉన్న చిన్నారులతో మమేకం
- సమగ్ర వైద్య సేవలపై ప్రభుత్వ నిబద్ధత
- సంస్థకు అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ



**హైదరాబాద్, జూలై 26 :** మేధో వైకల్యం ఉన్న చిన్నారులకు సేవలందిస్తున్న సాధన సంస్థను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మేధో వైకల్యం ఉన్న పిల్లల అభివృద్ధి కోసం సంస్థ అందిస్తున్న సేవలను మంత్రి అభినందిస్తూ, వారి అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, విద్య, పునరావాసం, చికిత్స తదితర అంశాల్లో సంస్థ చేస్తున్న కృషిని మంత్రి పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి సంస్థ చేస్తున్న ప్రయత్నాలు ఆదర్శప్రాయమని అన్నారు. ఇలాంటి సేవా సంస్థలు సమాజంలో మరింత ప్రోత్సాహం పొందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం సమగ్ర వైద్య సేవల కల్పనకు కట్టుబడి ఉందని దామోదర రాజనర్సింహ తెలిపారు. చిన్నారుల్లో అభివృద్ధి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని చెప్పారు. ఈ దిశగా అమలు చేస్తున్న బాలభరోసా కార్యక్రమం ద్వారా చిన్నారులకు సకాలంలో వైద్య సేవలు, చికిత్స, పునరావాస సదుపాయాలు అందిస్తున్నామని వివరించారు. అభివృద్ధి లోపాలను తొలిదశలోనే గుర్తించడం వల్ల పిల్లల భవిష్యత్తును మరింత మెరుగుపరచవచ్చని మంత్రి పేర్కొన్నారు. తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడం, నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు నిరంతర పర్యవేక్షణ కల్పించడం వంటి అంశాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సాధన సంస్థ చేస్తున్న సేవలు మరింత విస్తరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు. మేధో వైకల్యం ఉన్న చిన్నారులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా అవసరమైన సహకారం, సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు, నాణ్యమైన వైద్య సేవలు, పునరావాస సదుపాయాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# వైద్యుల సేవలకు గౌరవం

- తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ వేడుక
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండా సురేఖ
- విశిష్ట సేవలు అందించిన వైద్యులకు సత్కారం
- ఆరోగ్య రంగానికి వైద్యుల సేవలు అమూల్యమని వ్యాఖ్య




**హైదరాబాద్, జూలై 26 :** హైదరాబాద్లోని సోమాజిగూడలో ఉన్న 'ది పార్క్' హోటల్లో నిర్వహించిన తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్య రంగంలో విశేష సేవలు అందించిన పలువురు వైద్యులకు ఈ సందర్భంగా అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. రాష్ట్ర ఆరోగ్య రంగ అభివృద్ధిలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న వైద్యులను అభినందించిన కొండా సురేఖ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వారు నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆధునిక వైద్య సాంకేతికతను అందిపుచ్చు కుంటూనే మానవత్వంతో కూడిన వైద్య సేవలను అందించడం ప్రతి వైద్యుడి బాధ్యత అని మంత్రి అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతను నిర్వర్తిస్తున్న వైద్యుల కృషి అమూల్యమని, వారికి సమాజంలో మరింత గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల విస్తరణ, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, వైద్య సిబ్బంది బలోపేతం వంటి చర్యలతో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు. తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ వంటి కార్యక్రమాలు వైద్యులను మరింత ఉత్తేజపరుస్తాయని, సేవా భావంతో పనిచేస్తున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా యువ వైద్యులకు కూడా ప్రేరణ లభిస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. వైద్య రంగంలో ఉత్తమ సేవలను అందిస్తున్న వారిని ప్రోత్సహించడం సమాజా నికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు, ఆరోగ్య రంగ నిపుణులు, ఆహ్వానితులు పాల్గొన్నారు. అవార్డులు అందుకున్న వైద్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# అధిక శాతం మంది మహిళల్లో వస్తున్న హార్మోన్ల సమస్యలు..



ఇటీవలి కాలంలో మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత (హార్మోనల్ ఇంబ్యాలెన్స్), జీవక్రియ (మెటబాలిక్) సమస్యలు గతంతో పోలిస్తే చాలా చిన్న వయసులోనే కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒకప్పుడు 20ల చివరలో లేదా 30 ఏళ్ల తర్వాత ఎక్కువగా కనిపించే ఈ సమస్యలు ఇప్పుడు టీనేజ్ బాలికలు, కళాశాల విద్యార్థినుల్లో కూడా పెరుగుతున్నాయి. మెరుగైన వైద్య పరీక్షలు, అవగాహన పెరగడం ఒక కారణం అయినప్పటికీ, మహిళల ఆరోగ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద మార్పు జరుగుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది యువతులు నెలసరి సక్రమంగా రాకపోవడం, జీవనశైలిలో పెద్దగా మార్పులు లేకపోయినా బరువు పెరగడం, మొటిమలు, ముఖం లేదా శరీరంపై అవాంఛిత రోమాలు పెరగడం, ఎప్పుడూ అలసటగా ఉండటం, శక్తి తగ్గిపోవడం, తరచూ మూడ్ మార్పులు వంటి సమస్యలతో వైద్యులను సంప్రదిస్తున్నారు. ఇవన్నీ విడివిడిగా కనిపించే సమస్యలు కాదని, చాలా కాలంగా శరీరంలో నెమ్మదిగా ఏర్పడుతున్న జీవక్రియ లోపాలకు సంకేతాలని నిపుణులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకపోవడం, జంక్ ఫుడ్స్ తినడం..

ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటి బాలికల్లో యుక్తవయస్సు (ప్యూబర్టీ) గత తరాలతో పోలిస్తే ముందుగానే ప్రారంభమవడం. ఈ దశలోనే అధిక స్క్రీన్ టైమ్, శారీరక శ్రమ తగ్గడం, ప్రాసెస్డ్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం వంటి ఆధునిక జీవనశైలి అలవాట్లు హార్మోన్ల వ్యవస్థపై అదనపు ఒత్తిడిని కలిగిస్తున్నాయి. దీని ఫలితంగా పాలీఎండోక్రైన్ మెటబాలిక్ ఓవేరియన్ సిండ్రోమ్ (పీసీఓఎస్), థైరాయిడ్ సమస్యలు, ఇన్సులిన్ రెసిస్టెన్స్ వంటి సమస్యలు చిన్న వయసులోనే పెరుగుతున్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పీసీఓఎస్ కేవలం పునరుత్పత్తి వ్యవస్థ సమస్యగా చూడడం సరైంది కాదు. ఇది శరీర జీవక్రియ, ఇన్ఫ్లమేషన్, ఇన్సులిన్ రెసిస్టెన్స్, బరువు నియంత్రణ వంటి అనేక అంశాలతో ముడిపడి ఉన్న సమస్య. అందువల్ల కేవలం నెలసరి సమస్యలు లేదా అల్ట్రాసౌండ్లో కనిపించే సిస్టులకే చికిత్స చేయడం కాకుండా, అసలు జీవక్రియ లోపాన్ని కూడా గుర్తించి చికిత్స అందించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇన్సులిన్ రెసిస్టెన్స్..ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను ఒకప్పుడు పెద్దవారిలో మాత్రమే కనిపించే సమస్యగా భావించేవారు. ఇప్పుడు అది టీనేజ్ బాలికల్లో కూడా ఎక్కువగా కనిపిస్తోంది. శరీరం ఇన్సులిన్కు సరిగా స్పందించకపోతే ప్యాంక్రియాస్ మరింత ఇన్సులిన్ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల ఆండ్రోజెన్ హార్మోన్ల స్థాయిలు పెరిగి అండోత్సర్గం (ఓవ్యులేషన్) దెబ్బతింటుంది. ఈ ప్రక్రియ ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే చాలా సంవత్సరాలు కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడం కూడా హార్మోన్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చాలా మంది యువతులు రోజుకు ఐదు నుంచి ఆరు గంటలే నిద్రపోతుండగా, పడుకునే ముందు ఎక్కువసేపు మొబైల్ ఫోన్ వినియోగించడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. రాత్రివేళ బ్లూ లైట్కు ఎక్కువసేపు గురికావడం వల్ల జీవక్రియ, ఆకలి నియంత్రణ, ఒత్తిడి, సంతానోత్పత్తికి సంబంధించిన హార్మోన్ల పనితీరు దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మానసిక ఒత్తిడి..నిరంతర మానసిక ఒత్తిడి కూడా మహిళల హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తోంది. చదువు, ఉద్యోగ పోటీ, భవిష్యత్తుపై ఆందోళన, సోషల్ మీడియా ప్రభావం వంటి కారణాలతో చాలా మంది యువతులు నిరంతరం ఒత్తిడిలో ఉంటున్నారు. దీంతో శరీరంలో కార్టిసోల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయిలు పెరిగి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, థైరాయిడ్ హార్మోన్ల పనితీరుపై ప్రభావం చూపుతుంది. ఫలితంగా నెలసరి చక్రం, శక్తి స్థాయిలు, మానసిక స్థితి, జీవక్రియ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. నెలసరి అకస్మాత్తుగా అసమయానికి రావడం, అధిక అలసట, జుట్టు రాలిపోవడం, మొటిమలు పెరగడం సూచిస్తున్నారు.

# తెలంగాణకు నీటి అన్యాయం జరుగుతుంది

- కర్ణాటక అక్రమ ప్రాజెక్టులపై బీఆర్ఎస్ పరిశీలన
- కృష్ణా, భీమా జలాలపై ఆందోళన వ్యక్తం
- రైతులకు సాగునీరు అందే వరకు పోరాటం
- కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలని డిమాండ్



**షాద్నగర్, జూలై 26 :** కర్ణాటక ప్రభుత్వం కృష్ణా, భీమా నదులపై నిర్మిస్తున్న అక్రమ చెక్డ్యాంలు, బ్యారేజీలు, రిజర్వాయర్ల కారణంగా తెలంగాణకు రావాల్సిన నదీ జలాలకు తీవ్ర నష్టం జరుగుతోందని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆరోపించారు. మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు సీనియర్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ బృందం ఆదివారం కృష్ణా, భీమా నదుల పరిధిలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం హైడ్రాలిక్ గేట్లతో కూడిన చెక్డ్యాంలు, బ్యారేజీలు నిర్మించడం వల్ల సహజ నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని అంజయ్య యాదవ్ అన్నారు. దీంతో తెలంగాణకు రావాల్సిన నీరు పైప్రాంతాల్లోనే నిలిచిపోతోందని, దిగువ ప్రాంతాల్లోని రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర నదీ జలాల వినియోగంలో నిబంధనలు పాటించకుండా చేపడుతున్న నిర్మాణాలు తెలంగాణ హక్కులకు భంగం కలిగిస్తున్నాయని ఆరోపించారు. ఆర్డీఎస్ పరిధిలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు చేపడుతున్న వివిధ నిర్మాణాల కారణంగా తుంగభద్ర జలాలు తెలంగాణ వైపు ఆశించిన మేరకు చేరడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న యాసంగి సీజన్లో సాగు విస్తీర్ణం మరింత తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునేలా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతి నీటి చుక్కను సాధించేందుకు ప్రభుత్వం అన్ని రాజ్యాంగ, చట్టపరమైన మార్గాలను వినియోగించాలని సూచించారు. పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ బృందం కృష్ణా, భీమా నదులపై నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, బ్యారేజీలు, చెక్డ్యాంలను ప్రత్యక్షంగా పరిశీలించింది. స్థానిక పరిస్థితులు, నీటి ప్రవాహం, నిర్మాణాల ప్రభావం వంటి అంశాలపై వివరాలు సేకరించినట్లు నాయకులు తెలిపారు. ఈ పరిశీలన ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి సంబంధిత అధికారులకు సమర్పించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్ర హక్కుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కృష్ణా, భీమా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని స్థాయిల్లో పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

సోమవారం,
జూలై 27, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## చిలుముల రవి పార్థివ దేహానికి నివాళులర్పించిన
### పులి సైదులు, దాస్యం ప్రమోద్ కుమార్, ముద్రగడ వంశీ



**ఇల్లందు న్యూస్:-**
ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సంజయ్ నగర్ చెందిన నిరుపేద చిలుముల రవి అనారోగ్యంతో బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ లు చిలుముల రవి స్వగృహానికి వెళ్లి రవి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కె. జమీల్ తదితరులు పాల్గోన్నారు.


## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### డి. శ్రీనివాస్




**ఇల్లందు న్యూస్ :-**
అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ? 26,000 /- ఉండే విధంగా జీవోను తయారుచేసి సమగ్ర చట్టం ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందు పట్టణం ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో బీ. సీతారాములు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మార్కెట్ దడువాయి బొల్లి రవి గత 30 సంవత్సరాలుగా హమాలీ పని చేస్తూ నేడు రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మికులు ఆయనను ఘనంగా సన్మానించారు.
అనంతరం యూనియన్ రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తూ సివిల్ సప్లైమిల్లులలో పనిచేస్తున్న గుమస్తా, ఆపరేటర్ (మేస్త్రీ), దినసరి కూలీలు, బట్టీ పైన పని చేసే మహిళా కూలీలు , వాచ్మెన్లకు కూడా చట్టబద్ధ హక్కులు అమలు కావటం లేదని, రైస్, దాల్, ఆయిల్, ఫ్లోర్, విత్తనశుద్ధి, స్పిన్నింగ్, జిన్నంగ్, డిస్టిలరీస్ బ్రేవరీస్, మార్కెట్లు లాంటి మిల్లులు, సంస్థల్లో, షాపుల్లో పనిచేసే కార్మికులకు చట్టాలన్నీ వర్తిస్తాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అమలు కావడం లేదని ఆయన వాపోయారు.
ఫ్యాక్టరీస్ యాక్ట్ పి.ఎఫ్.. ఇ.ఎస్.ఐ., గ్రాట్యూటీ, ప్రమాద నష్టపరిహార చట్టం, బోనస్ లాంటి చట్టాలు వీరికి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.10 మంది కార్మికులు పని చేసే సంస్థ ఈఎస్ఐ అమలు చేయాలని, 20 మంది దాటితే పి.ఎఫ్. వర్తిస్తాయని, లేబర్ వెల్ఫేర్ ఫండ్ చెల్లించాలని,మస్టర్ రోల్స్ పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.
అమలు చేయాల్సి ఉన్న వాటిని కార్మికులకు నేటికీ ఇవేవి యజమానులు అమలు చేయడం లేదన్నారు.వీటిని అమలు చేయాల్సిన ప్రభుత్వం వాటి గురించి పట్టించుకోవడం లేదని, కార్మికులు సంఘటితంగా సంఘాలు స్థాపించుకున్న చోట మాత్రమే కొన్ని చట్టాలు అమలు చేయించుకోగలుగుతున్నామని తెలిపారు. కార్మికులకు చైతన్యం లేనిచోట యజమానులు ఇష్టారాజ్యమే కొనసాగుతున్నదన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో చాలీ చాలని వేతనాలతో మిల్లు కార్మికులు, హమాలీ కార్మికులు కుటుంబాల బ్రతుకులు వెల్లదీస్తున్నారని, ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం పైడిమాండ్లు పరిశీలించి వాటి అమలుకు చర్యతీసుకోవాలని డిమాండ్ చేసారు. వివిధ రంగాలలో పని చెసే హమాలీ అండ్ మిల్ కార్మికులు నేడు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని కారిక్రమాన్ని విజయ మంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు రాంసి ంగ్, ఈ జనరల్ బాడీలో హమాలీ యూనియన్ నాయకులు మోటం సంపత్ వార శ్యామ్ సిహె చ్ ఉపేందర్ రాజశేఖర్ చంద్రమౌళి నాగేష్ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఓషన్ సన్‌ఫిష్‌ను ఢీకొట్టి ముక్కలు చేసిన కిల్లర్ వేల్



సముద్ర జీవుల్లో అత్యంత తెలివైనవిగా పేరున్న కిల్లర్ వేల్స్ (ఓర్కాలు)కు సంబంధించిన ఓ అద్భుత దృశ్యం కెమెరాకు చిక్కింది. మెక్సికోలోని గల్ఫ్ ఆఫ్ కాలిఫోర్నియాలో ఓ భారీ ఓషన్ సన్‌ఫిష్‌ను ఒక ఓర్కా అత్యంత వేగంగా ఢీకొట్టి వేల ముక్కలుగా పేల్చివేసింది. ఈ అసాధారణ వేట పద్ధతిని సముద్ర జీవశాస్త్రవేత్తలు తొలిసారిగా వీడియోలో బంధించారు. 'బినీత్ ది వేవ్స్' అనే సంస్థకు చెందిన మెరైన్ బయాలజిస్ట్ డాక్టర్ క్యాథరిన్ ఐర్స్ ఈ అరుదైన ఫుటేజ్‌ను రికార్డ్ చేశారు.ఇందులో ఒక ఆడ ఓర్కా చనిపోయిన సన్‌ఫిష్ తోకను పట్టుకుని ఉండగా, మరో మగ ఓర్కా దానివైపు అత్యంత వేగంగా దూసుకువచ్చింది. ఢీకొట్టడానికి కొద్ది క్షణాల ముందు ఆడ ఓర్కా సన్ ఫిష్‌ను వదిలేయగా.. మగ ఓర్కా దాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ తాకిడికి ఆ భారీ చేప వేల ముక్కలుగా చిన్నాభిన్నమైంది. అనంతరం ఆ ముక్కలను ఓర్కా గుంపులోని చేపలన్నీ సులభంగా పంచుకు తిన్నాయి. ఓ చిన్న ఓర్కా కూడా ఈ ముక్కలను తినడం కనిపించింది. ఓషన్ సన్‌ఫిష్ (మోలా మోలా) దాదాపు 2000 కిలోల బరువు వరకు పెరుగుతుంది.
ఇంత పెద్ద చేపను ముక్కలు చేయడం కష్టం కాబట్టి.. ఓర్కాలు ఈ వ్యూహాన్ని అనుసరిస్తున్నాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 2025 సెప్టెంబర్‌లో కూడా ఇదే ప్రాంతంలో ఇలాంటి సంఘటనే రికార్డయింది. ఈ వరుస ఘటనలు ఓర్కాల సమస్య పరిష్కార సామర్థ్యాలను, సామాజిక సమన్వయంతో వేటాడే నైపుణ్యాలను తెలియజేస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు.

## ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేసిన అమెరికా.. ఎందుకంటే?



అమెరికా, ఇరాన్ దేశాల మధ్య గత కొంతకాలంగా కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతల నడుమ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఐక్యరాజ్యసమితిలో యూఎస్ రాయబారి మైక్ వాల్ట్ 'ఫాక్స్ న్యూస్'కు వెల్లడించారు.

ఇరాన్‌తో దౌత్యపరమైన చర్చలకు మరిన్ని అవకాశాలు కల్పించే ఉద్దేశంతో అమెరికా అధ్యక్షుడు అమెరికా డొనాల్డ్ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాల్ట్ పేర్కొన్నారు.

గత 13 రోజులుగా అమెరికా దళాలు ఇరాన్‌పై విరుచుకుపడుతూ తీవ్ర స్థాయిలో వైమానిక దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, వారాంతంలో ఈ దాడులకు పెంటగాన్ తాత్కాలిక విరామం ప్రకటించింది.
ఇరాన్ వైపు నుంచి కూడా పొరుగు దేశాలపై ఎలాంటి దాడులు జరిగినట్లు నివేదికలు రాలేదు.
ఈ పరిణామాలపై మైక్ వాల్ట్ మాట్లాడుతూ.. అధ్యక్షుడు ట్రంప్ ప్రస్తుతం చర్చలకు కాస్త సమయం ఇస్తున్నారని, వాటికి తగిన వాతావరణం కల్పిస్తున్నారని తెలిపారు. అయితే, ఈ చర్చల స్వరూపం గురించి ఆయన పూర్తి వివరాలు వెల్లడించలేదు.

మరోవైపు, ఈ విరామంపై వైట్‌హౌస్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి శనివారం స్పందిస్తూ.. దౌత్యానికే తన తొలి ప్రాధాన్యతని అధ్యక్షుడు ట్రంప్ ఎప్పుడూ స్పష్టంగా చెబుతూనే ఉన్నారని పేర్కొన్నారు.
అయినప్పటికీ, ఒకవేళ ఇరాన్ కనుక చర్చలకప రాకపోతే, పరిణామాలు ఎలా ఉంటాయో ట్రంప్ ఇప్పటికే ఆ దేశానికి రుచి చూపించారని హెచ్చరించారు.
అమెరికా తాజా నిర్ణయంతో ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు ఏ రూపం దాల్చుతాయనే అంశంపై అంతర్జాతీయంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- **ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న.**





**ఇల్లందు న్యూస్ :-**
రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, ఒక్క ఓటు కూడా చేజారి పోకుండా ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేయాలని, ఇందుకు బిఎల్వోల పాత్ర అమోఘమైనదని, రానున్న కాలంలో బిఎల్ఓ ల కృషిని పార్టీ నిర్లక్ష్యం చేయబోదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. ఆదివారం అయిత కాంప్లెక్స్ లో పట్టణ అధ్యక్షుడు బో ళ్ళ సూర్యం అధ్యక్షతన జరిగిన బిఎల్ఎల సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ,జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా ఉన్న ఆదివాసి, లంబాడ, మైనార్టీ కులాలకు చెందిన ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ ను సృష్టించి పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, అదేవిధంగా దక్షిణ రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఎస్ ఐ ఆర్ పేరుతో మైనార్టీ, లంబాడా, ఆదివాసి ఓట్లను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రతి ఒక్క బీఎల్ఏ కార్యకర్తలు వారి ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించి నియోజకవర్గంలో ఓట్లను పోకుండా చూడాలని ఆదేశించారు. ఇప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలో 20,332 ఎస్సార్ ఫామ్స్‌ను అందించలేదని ఆయా గ్రామ పంచాయతీ, వార్డులో ఉన్న బిఎల్ ఎ లశీదరూ వారి ప్రతి ఇంటిని చేరుకొని వారి సర్ ఫారాలను సేకరించాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన నూతన ఓట్లను చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,జిల్లా యూత్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జీవి భద్రం, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిఎట్టి హరికృష్ణ, మైనార్టీ జిల్లా అధ్యక్షులు నయీమ్,ఖమ్మం జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, పతే అహ్మద్, ఇల్లందు మండల అధ్యక్షులు మండల రాము, టేకులపల్లి అధ్యక్షుడు లక్కినేని శ్యామ్మోహన్, కామే పెల్లి మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, బయ్యారం మండల అధ్యక్షుడు సీతారామరెడ్డి, గార్ల మండల అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ, పట్టణంలోని 24 వార్డుల కౌన్సిలర్లు సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి వైఖరితో మునుగోడు రైతులకు నష్టం



**చండూరు:**
మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే తమ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలి వల్ల నియోజకవర్గ రైతులకు న్యాయం జరగడం లేదని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వ వల్ల నియోజకవర్గం ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఆదివారం చండూరు పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. డిండి నీటి పంపకాల్లో మునుగోడుకు రావాల్సిన నీటిని 440 అడుగుల వద్ద రెగ్యులేటర్ పెట్టి 436 అడుగుల వద్ద మోటర్లు బిగించి మహబూబ్‌నగర్‌కు నీటిని తీసుకుపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఇంకా బహిరంగంగా మునుగోడు నియోజకవర్గం ఎడారి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను చూస్తూ కూర్చోవడం తప్ప ఏం చేస్తున్నావని రాజగోపాల్ రెడ్డిని ప్రశ్నించారు.436 అడుగుల వద్ద రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో నీటి పంపకాల్లో అన్యాయం జరుగుతోందని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మునుగోడు రైతుల అవసరాలకు కేటాయించిన నీటి వాటాను సరిగా అమలు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మౌనం వహిస్తున్నారని, దీనివల్ల మునుగోడు భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న లక్ష్యం ఉన్నప్పటికీ అమలు నెమ్మదిగా సాగుతోందని ఆయన ఆరోపించారు. ఏదుల నుంచి డిండి ప్రాజెక్టుకు నీళు ఇవ్వద్దని సీఎం రేవంత్ రెడ్డికి మహబూబ్‌నగర్‌కు చెందిన ఎమ్మెల్యేలు లేఖ ఇచ్చి ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కానీ ఇక్కడ ఉన్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దీనిని అడ్డుకోవాల్సింది. పోయి ఎక్కడెక్కడో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.
ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి మాట్లాడానని ఉత్త మాటలు చెబుతున్న రాజగోపాల్ రెడ్డి ఇకనైనా మీ ఉత్త మాటలు కట్టిపెట్టి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి డిండి ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత ఉనికి కోసం ఆరాటం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత ఉనికి కోసం ఆరాటపడుతున్నాడే తప్ప మునుగోడుకు సాగు, తాగు నీటిని తీసుకు రావాలనే ఆలోచన ఆయనకు కొంచెం కూడా లేదని కూసుకుంట్ల విమర్శించారు.
కూటిలో రాయి తీయలేనోడు.. ఏటిలోరాయి తీసిన చందంగా మునుగోడు అభివృద్ధికి నిధులు తీసుకురావాల్సింది పోయి ఇక్కడ ఉన్న నిజమైన కార్యకర్తలు పట్టించుకోకుండా ఎక్కడో నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గం వెళ్లి నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను ఈ నియోజకవర్గాలలో పట్టించుకోవడంలేదని అరుస్తున్నాడని మండిపడ్డారు.

ముందు నీ ఇల్లు సక్కపెట్టుకొని ఇతరులను అనాలి అని హితవు పలికారు. మునుగోడు నియోజకవర్గంలో నిజమైన కార్యకర్తలను పట్టించుకోకుండా, వారికి పదవులు ఇవ్వకుండా, వందల కోట్ల కాంట్రాక్టర్ల కోసం ధనార్జన ధ్యేయంగా పార్టీలు మారుతూ నీ వెంబడి ఏ పార్టీ మారితే ఆ పార్టీలోకి వచ్చిన వారికి మాత్రమే పదవులు ఇస్తూ నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేశావని మండిపడ్డారు.
ఒక బాధ్యతాయుతమైన రాజ్యాంగ బద్ధమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి సహచర దళిత ఎమ్మెల్యేలను చులకన చేసి మాట్లాడినందుకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## జింబాబ్వేపై భారత్ ఘనవిజయం.




జింబాబ్వేతో జరిగిన రెండో టి20 మ్యాచ్‌లో భారత జట్టు 90 పరుగుల భారీ తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2–0 తేడాతో చేజిక్కించుకుని తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 219 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే జట్టు 17.5 ఓవర్లలో కేవలం 129 పరుగులకే కుప్పకూలిపోయింది. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ విధ్వంసంఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడ్డారు. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ 81 పరుగుల తుఫాన్ ఇన్నింగ్స్ ఆడగా, యంగ్ సెన్సేషన్ తిలక్ వర్మ 60 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టుకు భారీ స్కోరు అందించారు. వీరిద్దరి వీరబాదుడు వల్లనే టీమిండియా అనుకున్న స్కోరు కంటే ఎక్కువ పరుగులు చేయగలిగింది. భారత్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక జింబాబ్వే బ్యాటర్లు వరుసగా వికెట్లు పారేసుకుని ఓటమిపాలయ్యారు. పేసర్ ప్రిన్స్ యాదవ్‌కు గాయం.. మూడో టి20లో మార్పులభారత విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్ దురదృష్టవశాత్తు గాయపడ్డాడు. తన రెండో ఓవర్ వేస్తున్న సమయంలో రెండో బంతికి కండరాల నొప్పితో మైదానాన్ని వీడాల్సి వచ్చింది. మైదానం వీడక ముందే ప్రిన్స్ రెండు కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. మ్యాచ్ అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ.. ప్రిన్స్ యాదవ్ గాయం కారణంగా ఆదివారం జరగబోయే మూడో, చివరి టి20 మ్యాచ్‌లో భారత తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉందని స్పష్టం చేశాడు. జట్ ప్రదర్శనపై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్రశంసలుమ్యాచ్ ముగిసిన తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ జట్టు సభ్యులపై ప్రశంసల జల్లు కురిపించాడు. "ఇషాన్ కిషన్, తిలక్ వర్మలు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ఈ పిచ్‌పై 180 నుంచి 200 పరుగులు చేస్తే చాలు అనుకున్నాం, కానీ మనోళ్లు ఏకంగా 219 పరుగులు చేశారు. ఇది

## రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తల్లో నిజం లేదు

టీమిండియా మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా, మీడియాలో తీవ్రస్థాయిలో ప్రచారం జరుగుతోంది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ మైదానంలో జరిగిన మ్యాచ్ రోహిత్‌కి చివరి వన్డే కానుందంటూ వచ్చిన వార్తలపై బీసీసీఐ స్పందించింది. రోహిత్ శర్మ రిటైర్మెంట్ గురించిన వార్తలన్నీ శుద్ధ అబద్ధాలని, అవన్నీ కేవలం పుకార్లు మాత్రమేనని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంగా ప్రకటించారు. గతంలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా కూడా ఈ వార్తలను ఖండించిన సంగతి తెలిసిందే.

రాజీవ్ శుక్లా ఏమన్నారంటే?

ఆగ్రాలో జరిగిన యూపీ టీ20 లీగ్ మినీ వేలం కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్ శుక్లా రోహిత్ శర్మ భవిష్యత్తుపై క్లారిటీ ఇచ్చారు. "రోహిత్ శర్మ మన భారత జట్టులో కీలక సభ్యుడు. ఆయన దేశం తరపున ఆడటం కొనసాగిస్తారు. మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ప్రస్తుతం రోహిత్ రిటైర్మెంట్ తీసుకునే ఆలోచన లేదా ప్రశ్నే లేదు" అని తేల్చి చెప్పారు. ఈ ప్రకటనతో హిట్‌మ్యాన్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

విమర్శకులకు బ్యాట్‌తోనే సమాధానం

తన రిటైర్మెంట్‌పై పుకార్లు షికార్లు చేస్తున్న సమయంలోనే రోహిత్ శర్మ లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌పై 138 పరుగుల చారిత్రాత్మక సెంచరీతో చెలరేగిపోయాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో లార్డ్స్ మైదానంలో వన్డే సెంచరీ చేసిన తొలి భారతీయ క్రికెటర్‌గా రోహిత్ రికార్డులకెక్కాడు. తనను విమర్శిస్తున్న వారికి ఈ విధ్వంసకర శతకంతోనే సమాధానమిచ్చాడు. కాగా, రోహిత్ శర్మ ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

వదంతులను పట్టించుకోను: రోహిత్ శర్మ

తనపై వస్తున్న పుకార్లపై రోహిత్ శర్మ స్వయంగా స్పందించాడు. బీసీసీఐకి ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడిన రోహిత్, "బయట ప్రపంచంలో లేదా సోషల్ మీడియాలో తన గురించి ఏం మాట్లాడుకుంటున్నారో తాను అస్సలు పట్టించుకోను. దేశం కోసం, టీమ్ కోసం అత్యుత్తమంగా ఆడటమే నా ముందున్న ఏకైక లక్ష్యం. నన్ను ఎప్పుడూ దేశం కోసం ఆడటానికే ప్రోత్సహించారు, భవిష్యత్తులో కూడా అలాగే ఆడతాను" అని తెలిపాడు.

రికార్డుల వేటలో హిట్‌మ్యాన్ రోహిత్

రోహిత్ శర్మ అంతర్జాతీయ వన్డే కెరీర్ ఎంతో ఘనమైనది. ఇప్పటివరకు 288 వన్డే మ్యాచ్‌లు ఆడిన రోహిత్ ఏకంగా 11,895 పరుగులు




సాధించాడు. తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకు 34 సెంచరీలు పూర్తి చేసుకున్నాడు. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇంకా ఎన్నో రికార్డులను తిరగరాసే సత్తా తనలో ఉందని ఈ లార్డ్స్ సెంచరీతో రోహిత్ మరోసారి నిరూపించాడు.

## రోహిత్, బాబర్‌ల చెత్త రికార్డును సమం చేసిన సికందర్ రజా



భారత్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజాకు వరుస పరాభవాలు ఎదురవుతున్నాయి. రెండో టీ20లో ఐదు పైసల పరుగు కూడా చేయకుండా డకౌట్‌గా వెనుతిరిగిన రజా.. రోహిత్ శర్మ, బాబర్ అజామ్‌ల పేరిట ఉన్న ఒక అత్యంత నిరాశాజనకమైన ప్రపంచ రికార్డును సమం చేశాడు.కెప్టెన్‌గా ఆరో డక్: రోహిత్, బాబర్‌ల సరసన నిలిచిన రజా.. జింబాబ్వే ఆల్ రౌండర్, కెప్టెన్ సికందర్ రజాకు అస్సలు కలిసిరావడం లేదు. హరారే వేదికగా శనివారం జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లోనూ అతడు ఘోరంగా విఫలమయ్యాడు. ప్రిన్స్ యాదవ్ వేసిన పదునైన బౌన్సర్‌ను సరిగ్గా అంచనా వేయలేక డకౌట్‌గా పెవిలియన్ దారిపట్టాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఒక జట్టు కెప్టెన్‌గా సికందర్ రజాకు ఇది 6వ డకౌట్ కావడం గమనార్హం.దీంతో పూర్తి స్థాయి గుర్తింపు ఉన్న ఐసీసీ సభ్య దేశాల కెప్టెన్లలో అత్యధిక సార్లు సున్నా పరుగులకే అవుటైన అవాంఛనీయ రికార్డు జాబితాలో రజా చేరాడు. గతంలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌లు కూడా నాయకులుగా చెరో 6 సార్లు డకౌట్ అయ్యారు. ప్రస్తుతం రజా వీరిద్దరి రికార్డును సమం చేయగా, ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ 8 డక్‌లతో మొదటి స్థానంలో ఉన్నాడు.

జిబాబ్వే తరపున అత్యధిక డక్‌ల రేసులో రజా..భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో డకౌట్ కావడం ద్వారా సికందర్ రజా తన అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో మొత్తం డక్‌ల సంఖ్యను 10కి పెంచుకున్నాడు. జింబాబ్వే క్రికెట్ చరిత్రలో అత్యధిక సార్లు సున్నా పరుగులకే అవుటైన ఆటగాళ్ల జాబితాలో రజా ప్రస్తుతం రెండో స్థానానికి చేరుకున్నాడు.

ఆస్ట్రేలియా పర్యటనతో పాటు స్వదేశంలో ఆడుతున్న మ్యాచ్‌లలోనూ రజా బ్యాటింగ్ ఫామ్ ఆందోళనకరంగా మారింది. జింబాబ్వే తరపున అత్యధికంగా 11 సార్లు డకౌట్

## రూ.1.02 లక్షల లోపు అత్యుత్తమ మైలేజీనిచ్చే స్కూటర్లు


మీరు ప్రయాణానికి సరసమైన, అందమైన, మంచి మైలేజీ ఇచ్చే స్కూటర్ కోసం చూస్తున్నట్లయితే ఇవి తెలుసుకోవాల్సిందే. మార్కెట్లో ఎన్నో స్కూటర్ కంపెనీలు, వందలాది ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు) ఉండటంతో ప్రతిరోజూ అనేక కొత్త మోడళ్లు పరిచయం అవుతుండటంతో వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఇలాంటి వాతావరణంలో మీరు ఆఫీసు ఉపయోగం కోసం ఒక వాహనాన్ని కొనాలని చూస్తున్నారా? అయితే ఈ వాహనాల గురించి తెలుసుకోవాల్సిందే. యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్–షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్–ాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42– 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ఎఎ, లిక్విడ్–కూల్డ్, 4–వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎప్త్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్–ఛానల్ ాాదూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14–అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని అందిస్తాయి.యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్–షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్–ాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42– 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ఎఎ, లిక్విడ్–కూల్డ్, 4–వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎప్త్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్–ఛానల్ ాాదూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14–అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని బెర్గ్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ–స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్–షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి



ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ఎఎ సింగిల్–సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58ర్గా పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2–అంగుళాల కలర్ ఎఖీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్–బై–టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

బెర్గ్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ–స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్–షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ఎఎ సింగిల్–సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58ర్గా పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2–అంగుళాల కలర్ ఎఖీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్–బై–టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

## మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు! తెలుగు రాష్ట్రాల్లో లేటెస్ట్ రేట్లు ఇవే



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో కనిపిస్తున్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నెలకొన్న అంచనాలు, డాలర్ మారకం విలువలో మార్పుల ప్రభావంతో పసిడి ధరలు మరోసారి పైకి కదిలాయి. దీంతో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో బంగారం కొనుగోలు చేసే వారికి స్వల్ప భారం పడుతోంది.తాజా ధరల ప్రకారం 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,32,850గా నమోదైంది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాములపై దాదాపు రూ.550 పెరుగుదల నమోదైంది. అదే సమయంలో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,930కు చేరగా, గత ధరతో పోలిస్తే సుమారు రూ.600 వరకు పెరిగింది.దేశంలోని ఇతర ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నైల్లో కూడా ఇదే తరహా స్వల్ప పెరుగుదల కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (వీజశ)లో ఆగస్టు డెలివరీ గోల్డ్ కాంట్రాక్టులు దాదాపు 0.4 శాతం లాభంతో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నప్పటికీ, భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ఉన్న ఆందోళనలు ఇన్వెస్టర్లను బంగారం వంటి సురక్షిత పెట్టుబడుల వైపు ఆకర్షిస్తున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.వెండి ధరల్లో మాత్రం పెద్దగా మార్పులు కనిపించలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఒక గ్రాము వెండి ధర రూ.235గా ఉంది. 100 గ్రాముల వెండి రూ.23,516కు విక్రయిస్తుండగా, కిలో వెండి ధర రూ.2,35,000 నుంచి రూ.2,45,000 మధ్య కొనసాగుతోంది. స్థానిక పన్నులు, తయారీ ఛార్జీలు, నగరాన్ని బట్టి ధరల్లో స్వల్ప వ్యత్యాసం ఉండొచ్చని వ్యాపారులు పేర్కొంటున్నారు.బంగారం ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్న నేపథ్యంలో కొనుగోలు చేయాలనుకునే వారు రోజువారీ ధరలను పరిశీలించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆభరణాల కొనుగోలులో బంగారం ధరతో పాటు మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి అదనపు ఖర్చులు కూడా ఉంటాయని గుర్తుంచుకోవాలని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, డాలర్ బలపడటం లేదా బలహీనపడటం, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాలు రానున్న వెండి ధరల దిశను ప్రభావితం చేసే ప్రధాన అంశాలుగా ఉండే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వావ్.. డీమార్ట్ కంటే తక్కువ ధరలు.. ఈ స్టోర్లలో సూపర్ ఆఫర్స్.. నెలకు మస్త్ పైసల్ ఆదా..



ఇంటికి కావలసిన నిత్యావసర సరుకులు అనగానే మనదేశంలో అందరికీ ముందుగా గుర్తొచ్చేది డిమార్ట్. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు దొరుకుతాయనే నమ్మకంతో ప్రతి నెలా అక్కడ క్యూ లైన్లలో నిలబడటం అలవాటైపోయింది. అయితే మారుతున్న డిజిటల్ యుగంలో ఆ పరిస్థితి వేగంగా మారుతుంది. మార్కెట్లోకి వచ్చిన పలు కొత్త టెక్నాలజీ యాప్‌లు, మోడరన్ రిటైల్ విభాగాలు ఇప్పుడు డిమార్ట్‌కు గట్టి సవాలు విసురుతున్నాయి. ధరల విషయంలో పోటీ పడటమే కాకుండా కస్టమర్ల సమయాన్ని ఆదా చేసే సరికొత్త వెసులుబాట్లను అందిస్తున్నాయి.

ఆన్‌లైన్ స్టోర్స్‌షాపింగ్ రంగంలో ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తున్నవి క్విక్ కామర్స్ యాప్‌లు. ఆర్డర్ చేసిన పది నుంచి పదిహేను నిమిషాల వ్యవధిలోనే ఇంటి తలుపు తట్టే బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి యాప్‌లు, నిత్యావసర ఉత్పత్తులపై ప్రత్యేకమైన క్రాష్ డీల్స్‌ను ఆఫర్ చేస్తున్నాయి. సమయం ఆదా కావడంతో పాటు రవాణా ఖర్చులు కూడా మిగులుతుండటంతో చాలా మంది వీటివైపు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు జియో మార్ట్ ఏకంగా ఎంఆర్‌పీపై 40 శాతం వరకు ఆఫర్లు ఇస్తూ, ఉచిత డెలివరీతో డిమార్ట్‌కు గట్టి పోటీనిస్తోంది. నాణ్యమైన ఆర్గానిక్ సరుకుల కోసం బిగ్ బాస్కెట్ తమ ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తులపై మంచి డిస్కౌంట్లు ఇస్తుండగా.. అమెజాన్ ఫ్రెష్ , ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ పండుగలు, నెలాఖరు ఆఫర్లు, బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి.ఆఫ్‌లైన్ స్టోర్స్‌కేవలం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లే కాకుండా నేరుగా వెళ్లి కొనుగోలు చేసే ప్రత్యక్ష స్టోర్లలోనూ అనేక ప్రత్యామ్నాయాలు వచ్చాయి. విశాల్ మెగా మార్ట్‌లో కిరాణాతో పాటు దుస్తులు, హోమ్ అప్లయన్స్ డిమార్ట్ కంటే తక్కువ ధరలకే దొరికే సందర్భాలు ఉన్నాయి. అలాగే రిలయన్స్ స్మార్ట్ బజార్ నిర్వహించే ఒకటి కొంటే ఒకటి ఉచితం ఆఫర్లు మధ్యతరగతి జేబుకు పెద్ద ఊరటనిస్తున్నాయి. ఇక పెద్ద ఎత్తున బల్క్ కొనుగోళ్లు చేసే కుటుంబాలకు మెట్రో హోల్‌సేల్ వంటి చోట్ల దక్కే హోల్‌సేల్ రేట్లు డిమార్ట్ ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి.స్మార్ట్ షాపింగ్ఒకప్పుడు తక్కువ ధర అనగానే డిమార్ట్ ఒక్కటే మార్గం అనుకునే పరిస్థితి ఇప్పుడు లేదు. వినియోగదారులు షాపింగ్ చేసే ముందు ఆన్‌లైన్ యాప్‌లలో లభించే కార్డ్ ఆఫర్లు, ఉచిత డెలివరీ కూపన్లతో పాటు ఆఫ్‌లైన్ ఆఫర్లను పోల్చి చూసుకుంటే.. సమయంతో పాటు ప్రతినెల వేల రూపాయల బడ్జెట్‌ను సులువుగా ఆదా చేసుకోవచ్చు.

## బిగ్‌బాస్‌లోకి గోదావరి అమ్మాయి



స్రవంతి పేపకాయల.. ఈ పేరు గురించి ప్రత్యేక చెప్పక్కర్లేదు. ప్రస్తుత సోషల్ మీడియా ప్రపంచంలో తన రీల్స్, కంటెంట్ వీడియోలతో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది ఈ గోదావరి అమ్మాయి. ఇటీవల కొద్దిరోజులుగా ఆమె పేరు నెట్టింట మారుమోగుతుంది. తాజాగా తన లైఫ్ గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది.సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ ఉన్నవారిలో స్రవంతి పేపకాయల ఒకరు. గోదావరి అమ్మాయి అంటూ తన రీల్స్, వీడియోస్ ద్వారా నెట్టింట ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. అటు వెబ్ సిరీస్, సినిమాల్లో ఇప్పుడిప్పుడే అవకాశాలు అందుకుంటుంది. అలాగే పలు టీవీ, ఓటీటీ షోలలో పాల్గొని తన మాటలతో, కామెడీ టైమింగ్ తో మరింత పాపులర్ అయ్యింది. తాజాగా స్రవంతి పేపకాయల ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన లైఫ్, పర్సనల్ విషయాల గురించి పంచుకుంది. తన జర్నీ, సినిమా అవకాశాలు, కంటెంట్ క్రియేషన్, బిగ్ బాస్ రియాల్టీ గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది.సదరు ఇంటర్వ్యూలో మీకు బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందా అని అడగ్గా.. “లేదండి.. ఆ బిగ్ బాస్ టైంలో నాకు వేరే షూటింగ్ ఉందండి. ఒకవేళ మధ్యలో ఏమైనా పిలిస్తే ఒక రోజు వెళ్తాను. నాకు ఆఫర్ వచ్చింది ” అంటూ చెప్పుకొచ్చింది. మొత్తానికి తనకు బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందని.. కానీ ప్రస్తుతం తాను సినిమాలు, వెబ్ సిరీస్ పై దృష్టిపెట్టినట్లు తెలిపింది.స్రవంతి పెపకాయల.. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో స్వతంత్రంగా వినోదాత్మక రీల్స్ , షార్ట్స్ చేస్తూ ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. తన రీల్స్ ,వీడియోలలో ఆంటీ, పనిమనిషి, వార్డెన్ వంటి వివిధ విశేషంగా అలరించారు.

## ఇప్పుడు అమ్మ నా పక్కన ఉంటే బాగుండేది.




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటాగా నటించిన లేటేస్ట్ మూవీ చెన్నై లవ్ స్టోరీ. జూలై 24న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో శ్రేయాస్ మీడియా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో కథానాయిక శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం తనకెంతో ప్రత్యేకమని, కొంత భావోద్వేగంగా ఉన్నానని ఆమె తెలిపారు. తన దివంగత తల్లిని గుర్తుచేసుకుంటూ, తన సక్సెస్ తన తల్లి చూసుంటే ఎంతో సంతోషించేవారని పేర్కొన్నారు. అయితే, తన తల్లి తనను చూస్తోందని, ఆమె ఆశీస్సుల వల్లే ఈ పేరు వచ్చిందని గౌరీ ప్రియ అన్నారు. తల్లిదండ్రుల మద్దతు లేకుండా తాను ఏదీ సాధించలేనని, తన తండ్రికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.“ఇంతటి మంచి పేరు, సక్సెస్ వస్తున్న ఈ సమయంలో మా అమ్మ నా పక్కన ఉండి ఉంటే ఎంతగానో సంతోషించేది. నన్ను ఇలా చూసి ఉంటే ఎంత బాగుండేదో అని చుట్టుపక్కల అందరూ అంటున్నారు. కానీ నాకు తెలుసు.. నా అమ్మ ఎప్పటికీ పైనుంచి నన్ను చూస్తూ ఆశీర్వదిస్తూనే ఉంటుంది” అంటూ భావోద్వేగానికి గురైంది.ఒక అమ్మాయి ప్రేమిస్తే ఎలా ఉంటుందో, ఆమె ప్రేమ గెలిచినా, విఫలమైనా ఆ కోణం నుండి సినిమాను చూపించాలనే ఆలోచన చేసినందుకు రచయిత సాయి రాజేష్‌కి, అలాగే తనను ఎంపిక చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అందమైన కథను అద్భుతంగా డైరెక్ట్ చేసిన రవి నంబూరికి హ్యాట్సాఫ్ చెప్పారు. సహనటుడు కిరణ్ అబ్బవరం గురించి మాట్లాడుతూ, ఒక ప్రేమకథలో రెండు పాత్రల మీద రెండున్నర గంటలు కథను నడిపించడం కష్టమైన విషయమని, కానీ కిరణ్ అద్భుతంగా నటించారని కొనియాడారు. కిరణ్‌లో ఒక మంచి స్నేహితుడిని కనుగొన్నానని, తనను ఎప్పుడూ జాగ్రత్తగా చూసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సిరి, పూజ, మహేందర్, నవీన్, త్రిగుణ్ సహా చిత్ర యూనిట్‌లోని ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, ఒక తెలుగు అమ్మాయిగా, తన కెరీర్‌లో ఇంత తొందరగా ఇంత మంచి కథ, పాత్ర లభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని శ్రీ గౌరీ ప్రియ అన్నారు.

## డైరెక్టర్ లవర్ చెప్పిందని నా సీన్స్ తగ్గించేశారు.



పూనమ్ కౌర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చేసింది కొన్ని సినిమాలే అయినా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటుంది పూనమ్ కౌర్. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తన సినీ జీవితానికి సంబంధించిన అనేక తెలియని కోణాలను, వ్యక్తిగత ఆకాంక్షలను పంచుకుంది పూనమ్ కౌర్. నటన రంగంలోకి అనుకోకుండా వచ్చినట్లు తెలిపిన పూనమ్, తన అసలు లక్ష్యాలు, బాలీవుడ్‌లో ఎదురైన చేదు అనుభవాలు, ప్రముఖులతో సమావేశాలు, ఒక సినిమా గురువుతో జరిగిన విచిత్ర సంభాషణ గురించి పంచుకుంది. పూనమ్ కౌర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సినిమాలపై పెద్దగా ఆసక్తి చూపలేదని తెలిపింది. తన తల్లి పడిన కష్టాలను చూసి, కపిల్ సిబల్ లేదా రామ్ జేథ్ మలానీ వంటి ప్రభావవంతమైన లాయర్‌గా మారాలని కలలు కన్నానని ఆమె తెలిపింది.ఒకానొక సందర్భంలో తాను నివసిస్తున్న భవనం తన తండ్రిది అని, ఆయన మరణానంతరం తన తల్లి ఆస్తి కోసం ఏడేళ్లపాటు పోరాడారని గుర్తుచేసుకుంది. లాయర్ కావడానికి ఎన్ఐఎఫ్‌టీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ), నాల్సార్ (నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్) ప్రవేశ పరీక్షలు రాశానని, నాల్సార్‌లో అవకాశం వస్తే సినిమా వైపు వచ్చేదాన్ని కాదని ఆమె స్పష్టం చేశారు. నటనను తాను కేవలం “పార్ట్-టైమ్ జాబ్” లాగానే చూశానని చెప్పుకొచ్చింది. అలాగే పూనమ్ కౌర్ బాలీవుడ్‌లో తన మొదటి సినిమా అనుభవాన్ని పంచుకుంది. ఒక పెద్ద ఖాన్ బంధువు తీస్తున్న సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది.అయితే, షూటింగ్ సమయంలో తనకు జరిగిన అవమానాలను ఆమె చెప్పుకొచ్చింది. కావాలనే తన సన్నివేశాలను తగ్గించడం, తన మేకప్‌ను మార్చడం, ఒక ప్రత్యేక నటి (దర్శకుడి ప్రియురాలు)కి అనుకూలంగా వ్యవహరించడం వంటివి జరిగాయని ఆమె తెలిపింది. పది రోజుల షూటింగ్ ఆగిపోయిన తర్వాత, దర్శకుడి తీరును నిరసిస్తూ ఆమె ఆ సినిమా నుంచి బయటకు వచ్చేశా.. ఆ సినిమా వివేక్ అగ్నిహోత్రికి చెందినదని ఆమె తెలిపింది. ఆ సమయంలో

## అలాంటి హీరో ఇప్పుడు ఇండస్ట్రీలో అతనొక్కడే..





సినీ నటుడు జగపతి బాబు సినిమాలకు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రస్తుతం సహాయ నటుడిగా సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సుదీర్ఘ కెరీర్, ముఖ్యంగా “రెండో ఇన్నింగ్స్” విజయాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు. సినీ పరిశ్రమలో ప్రచారంలో ఉన్న “సెంటిమెంట్లు” అనే భావనను ఆయన ఖండించారు. ఒక నటుడు సినిమాలో ఉంటే అది హిట్ అవుతుంది లేదా ఫ్లాప్ అవుతుంది అని నమ్మడం “రబ్బిష్” అని అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ అరవింద సమేత చిత్రంలో తన బసిరెడ్డి పాత్ర గురించి బహిరంగంగా ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, ఎన్టీఆర్ నిజాయితీని మెచ్చుకున్నారు. అలాంటి ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇచ్చే హీరోలు చాలా తక్కువని అన్నారు. తన “రెండో ఇన్నింగ్స్”లో లెజెండ్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల ద్వారా విలన్‌గా తాను గుర్తింపు పొందడానికి కారణం, తనను సినిమాలో పెట్టుకోవడం వల్ల కాదని, లక్కీగా బోయపాటి శ్రీను తనకు ఆ క్యారెక్టర్ ఇవ్వడం, ఆ క్యారెక్టరైజేషన్‌లో దమ్ము ఉండటమేనని స్పష్టం చేశారు. ప్రతిదీ తాత్కాలికమేనని, సినీ విజయం ఎల్లప్పుడూ ఒకే నటుడిపై ఆధారపడదని ఆయన చెప్పారు.విలన్‌గా విజయాలు సాధించిన తర్వాత, ఇప్పుడు ప్రధాన పాత్రల్లోకి తిరిగి రావాలనే ఆకాంక్షపై ప్రశ్నించగా, అది ధైర్యం కాదని, తనకంటూ ఒక “నీష్” (చిన్న మూల) వెతుక్కుంటున్నానని వివరించారు. ఎప్పుడూ హీరోల మీద ఆధారపడకుండా, తన మీద తాను ఆధారపడాలని కోరుకుంటున్నానని, అలాంటి చిన్న సినిమాల్లో “హీరో” కాకుండా “మోర్ లీడ్ క్యారెక్టర్” చేయాలని ఆశిస్తున్నానని తెలిపారు. వదలా వంటి చిత్రాల ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని చూస్తున్నానని, అయితే క్యారెక్టర్ రోల్స్‌ను కూడా తాను వదులుకోనని అన్నారు. “ఏది వదలను” అంటూ, మంచి కథ, బలమైన కాన్సెప్ట్ ఉన్న పాత్రలకే తన ప్రాధాన్యత అని చెప్పారు.ఈ ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు, హింస, మరణం వంటివి నేడు కేవలం “ఎంటర్టైన్మెంట్” అయిపోయాయని విచారం వ్యక్తం చేశారు. మనుషుల మధ్య గ్రీడ్, ఈగో, పవర్ కోసం జరిగే పోరాటాలు, చావులను కూడా ప్రజలు నవ్విస్తూ చూస్తున్నారని అన్నారు. నిజమైన బాధ కన్నా యాక్టింగ్ ఎక్కువైందని, ప్రతి ఒక్కరూ యాక్టర్స్‌గా మారిపోయారని ఆయన గమనించారు. సినిమా రంగంలో కూడా వయొలెన్స్, థ్రిల్లర్లు, మర్డర్లు వంటి నెగటివిటీ ఎక్కువగా చూపిస్తున్నారని, అందమైన సినిమాలు, గొప్ప సినిమాలు తక్కువగా వస్తున్నాయని చెప్పుకొచ్చారు.

## పెళ్లిపై తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పిన నందిని రెడ్డి..



తెలుగు సినీ దర్శకురాలు నందిని రెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితంపై అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన మొదటి సినిమా అలా మొదలైంది స్క్రిప్ట్ చెప్పే సమయం నుంచి విడుదలకు దాదాపు ఆరేళ్ల సమయం పట్టిందని, ఈ కాలం తన జీవితంలో అత్యంత కష్టమైన దశ అని ఆమె పేర్కొన్నారు. తన స్నేహితులు డాక్టర్లుగా స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న సమయంలో తాను మాత్రం సినిమా కోసం పోరాడాల్సి వచ్చిందని, అప్పుడప్పుడు తాను తప్పు చేశానా అని కూడా అనిపించేదని నందిని రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు, స్నేహితులు బిల్లులు కట్టేవారని, తాను పాకెట్ మనీ కోసం వరల్డ్ స్పేస్ కంపెనీలో రేడియో జాకీగా పనిచేసినట్లు తెలిపారు. అప్పుడు నెలకు 20,000 రూపాయలు వచ్చేదని, వాటితో తన టూ-వీలర్ పెట్రోల్ ఖర్చులు పోగా, కొంత మిగిలేదని వివరించారు. అలా మొదలైంది సినిమా కోసం మొదట 5 లక్షల రూపాయలు రెమ్యునరేషన్‌గా ఇచ్చారని, తరువాత తమిళ రైట్స్ అమ్ముడయ్యాక 20 లక్షలు అదనంగా లభించాయని ఆమె చెప్పారు. ఈ డబ్బుతో తన తల్లి పదేళ్ల పాత అప్పును తీర్చినట్లు నందిని రెడ్డి తెలిపారు. అప్పట్లో రౌడీ షీటర్లు ఇంటికి వచ్చి బెదిరించేవారని, సినిమా రిలీజ్ అయిన తర్వాత డబ్బు ఇస్తానని నమ్మకంగా చెప్పి వారిని పంపించేసి, సినిమా హిట్ అయ్యాక నిర్మాత దాము గారి నుంచి డబ్బు తీసుకొని అప్పు తీర్చినట్లు వివరించారు.

## ఆ స్టార్ హీరోయిన్ ఈ సీరియల్ నటి వదినా..



బుల్లితెరపై సీరియల్స్ ద్వారా తనదైన ముద్ర వేసిన నటి సుజిత. తెలుగు, తమిళం భాషలలో పలు సీరియల్స్ చేసిన ఆమె.. వదినమ్మగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఇందులో తన సహజ నటనతో కట్టిపడేసింది. నిజానికి సుజిత.. చైల్డ్ ఆర్టిస్టుగా సినిమాల్లోకి అడుగుపెట్టింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం సినిమాలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. చిరంజీవి నటించిన జై చిరంజీవా మూవీలో చిరు చెల్లిగా కనిపించింది. ప్రస్తుతం తమిళంలో పలు సీరియల్స్ చేస్తూ బిజీగా ఉంది. కానీ ఇప్పుడు సుజిత బ్యాగ్రౌండ్ గురించి సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తుంది. ఆమె అన్న ఇండస్ట్రీలో ఫేమస్ డైరెక్టర్ అని మీకు తెలుసా.. ?.. అవును.. సుజిత అన్న పేరు సూర్య కిరణ్. ఇటీవలే సూర్య కిరణ్ అనారోగ్య సమస్యలతో మరణించారు.
దర్శకుడు సూర్య కిరణ్ భార్య ఒకప్పటి హీరోయిన్ కళ్యాణి. వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కానీ కొన్నేళ్లకే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సుజిత మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తన అన్నా, వదిన విడిపోయారని తెలిపింది సుజిత. విడాకుల తర్వాత కళ్యాణి సినిమాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఒంటరిగా ఉంటున్నారు. కానీ ఒకప్పుడు తెలుగులో ఆమె ఫేమస్ హీరోయిన్. 2000వ దశకంలో హోమ్లీ హీరోయిన్


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com